VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704597

సంపుటి 25 సంచిక 45 | విజయవాడ 31-5-75 శనివారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

మొజాంబిక్‌తో దౌత్య సంబంధాలు

దారెస్సలాం, మే 30

మొజాంబిక్ స్వాతంత్ర్య దినమైన జూన్ 25 న భారత్ మొజాంబిక్‌లు దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటాయి. స్వాతంత్ర్య ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా మొజాంబిక్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతి సమోరా మాషెల్ భారత్‌ను ఆహ్వానించారు.

కనిగిరి పోలీసుకాల్పుల్లో 7 గురు మృతి

ఇద్దరు పోలీసుల సజీవ దహనం

హైదరాబాద్, మే 30

ప్రకాశంజిల్లా కనిగిరికి 20 కిలోమీటర్ల దూరంలోగల గంగానమ్మ గుడివద్ద రెచ్చిపోయిన గుంపుపై నేడు పోలీసులు కాల్పులు జరపగా ఏడుగురు చనిపోయారని ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలియచేస్తున్నది.

రెచ్చిపోయిన జనం ఇద్దరు పోలీసులను సజీవదహనం గావించారని ఈ సమాచారం తెలుపుతోంది.

స్థానిక జాతరలో తమ తమ ప్రభలు ముందు పోవాలని, రెండువర్గాలు పట్టుదలతో ఘర్షణ చెలరేగింది. అదే సమయంలో పోలీసు జోక్యం చేసుకున్నది. పోలీసులు హెచ్చరికచేసినా ఖాతరు చేయకుండా రెండువర్గాలు పోలీసులపై దాడిచేసి ఇద్దరిని సజీవదహనం గావించాయని ఆత్మరక్షణ నిమిత్తం పోలీసు కాల్పులు జరిపిందని అధికార సమాచారం తెలుపుతోంది.

ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు, ఒక కానిస్టేబులు తలదాచుకున్న గంగమ్మ గుడి తలుపులకు గుంపు నిప్పుపెట్టింది.

మరో నల్గురు పోలీసులతోపాటు 15 మంది గాయపడ్డారు. వీరిలో ఒకపోలీసు, మరో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

కనిగిరి సర్కిల్ ఇనస్పెక్టరు, సబ్ ఇనస్పెక్టరులను ఆసుపత్రిలో చేర్చారు.

ఈ ఘటన రాత్రి 1.15 గంటలకు జరిగింది. ఘటనపై మేజిస్ట్రేట్ విచారణకు ఉత్తర్వు ఇచ్చారు.

ఇదీ లోకం

అవతారా లెన్నైనా
అవలీలగ దాల్చుస్వామి
కట్టా! కడపటి కిట్టా
కటకటాల చిక్కారేమి!

నక్సలైట్ల సమస్యపై కేంద్రం సూచనలు

హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ మే 30

నక్సలైట్ల సమస్య పరిష్కారానికై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు కార్యక్రమాన్ని సూచించిందని కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలిపారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు రాజకీయంగాను, పరిపాలనా సంబంధంగాను [illegible] కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.

తిరిగి తలెత్తిన ఈసమస్య ఎడల ప్రభుత్వం ఉదాసీనవైఖరి అవలంబించబోదని అన్నారు.

కొన్ని రాష్ట్రాల్లో గిరిజనులను దోపిడీ చేయడమనేది నక్సలైటు ఉద్యమం ఆవిర్భవించడానికి ప్రధాన కారణమని ఆయన తెల్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లాలోను, గుంటూరు జిల్లా మారుమూల ప్రాంతాల్లో, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో నక్సలైట్ ఉద్యమం కన్పిస్తున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసులు అప్రమత్తతతో వుండాలని, గిరిజనుల, తదితరుల సమస్యలను పరిష్కరించుటకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు.

ఇటీవల జరిగిన రాష్ట్ర హోంమంత్రుల సమావేశంలో గిరిజనులను దోపిడీ చేయటాన్ని అంతమొందించాలని కేంద్రం సూచించిందని ఆయన తెల్పారు.

కడప స్టేషన్ నుండి ప్రసారాలు

న్యూఢిల్లీ, మే 30

జూన్ ఒకటవ తేదీనుండి కడపరేడియో స్టేషన్, ఇతర స్టేషన్ల ప్రసారాలను రిలే చేయడంతోపాటు ప్రతిదినం 90 నిమిషాలు తన స్వంత కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది.

దీనితోపాటు దేశంలోని మరికొన్ని ఉప కేంద్రాలైన బికనీర్, కోయంబత్తూరు, జియోపూర్ (ఒరిస్సా), రాయ్‌పూర్, సంబల్‌పూర్, సిలిగురి, [illegible] స్టేషన్లు పై విధంగా స్వంత కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 30

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 104.9 ఫారన్ హీట్ డిగ్రీలు

జార్జి ఫెర్నాండెజ్ తిరిగి ఎన్నిక

రైల్వే కార్మికుల సమాఖ్య అధ్యక్షునిగా

జోద్‌పూర్, మే 29

నాలుగు రోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య వార్షిక సదస్సులో శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సమాఖ్య అధ్యక్షునిగా తిరిగి ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ [illegible], శ్రీ కె కె మూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జె. పి. చౌబే, ఉప ప్రధాన కార్యదర్శులుగా శ్రీ వి. ఎస్ పురోహిత్, ఎ. పి. కె చైతన్య, శ్రీ జి. రామచంద్రన్, కోశాధికారిగా శ్రీ పరితోష్ బెనర్జీ ఎన్నికయారు.

శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ హత్య

హైదరాబాద్, మే 29

పార్వతీపురం కుట్ర కేసులో ముద్దాయి అయిన వెల్లూరి సింహాచలం అనే నక్సలైటును గత మంగళవారం శ్రీకాకుళం జిల్లా రాజాం గ్రామం పొలిమేరల్లో హత్య చేయబడ్డాడు. ఆయన ఇటీవల బెయిల్‌మీద ఉన్నాడు. ఆయనపై కత్తులతో సహా నాటుబాంబులు కూడా ఉపయోగించారు. తోటి నక్సలైట్లే ఆయనను హత్యచేసి వుండవచ్చునని అనుమానిస్తున్నారు.

శాల్యూట్‌లో వైద్య పరీక్షలు

మాస్కో, మే 29

శాల్యూట్ అంతరిక్ష నౌకలో [illegible] భూప్రదక్షిణం చేస్తున్న ఇద్దరు సోవియట్ అంతరిక్ష యాత్రికులు నేడు వైద్య ప్రయోగాలు జరిపారు.

పెనుగాలి వల్ల 250 ఇళ్ళు కప్పులు లేచిపోయిన స్థితి

బొబ్బిలి, మే 30

బొబ్బిలి తాలూకా నారాయణపురం గ్రామంలో మేనెల 14 వ తేదీన వీచిన పెనుగాలి వలన సుమారు 250 ఇండ్లు, పశువుల శాలల పైకప్పులు లేచిపోయినవి, 50 ఇళ్ళు నేలమట్టము అయినవి. పది పెంకుటిళ్ళ పైనున్న పెంకులు పూర్తిగా ఎగిరిపోయినవి. కొన్నిచెట్లు కూకటివ్రేళ్ళతో పెకలింపబడ్డాయి. ఇంతటి పెనుగాలి గత కొన్ని సంవత్సరాలలో సంభవించలేదు. [illegible] వర్గాల ఇళ్లు పడిపోవుట గురించి బొబ్బిలి తాలూకా [illegible] రెవిన్యూ ఇన్‌స్పెక్టరు వారిని తనిఖీ చేయించి రిపోర్టు తయారు చేయించుతమని చెప్పియున్నారు.

అయితే ఇదివరకే ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, పడిపోయిన యిండ్లుగురించి రెండుసార్లు, వెలకూలిన, ఇండ్లుకూలిన, [illegible] తాలూకు [illegible] పట్టించుకోలేదు. గ్రామ పంచాయతి ప్రెసిడెంటుగారు కూడా రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు రిపోర్టు పంపించినప్పటికి ఆయన ఇండ్ల తనిఖీకి రాలేదు. అసలే కరువుకాటకములతో తిండిలేక బాధపడుతున్న జనం పడిపోయిన యిండ్లను ఎత్తుకోలేక ఎన్నో బాధలు పడుచున్నారు. తక్షణమే ప్రభుత్వము తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

బొంబాయి రేవులో పాడైపోయిన స్పీడ్ బోట్లు

న్యూఢిల్లీ, మే 29

స్మగ్లింగ్ వ్యాపారాన్ని అరికట్టేందుకు గాను భారత ప్రభుత్వం నార్వే నుండి తెప్పించిన 20 స్పీడ్ బోటుల్లో సగంబోట్లు బొంబాయిలోని మెజగాన్ రేవులో పూర్తిగా చెడిపోయి వున్నాయి. వాటిలో ఇప్పుడు రెండే రెండు స్పీడ్ బోటు మాత్రం పనిచేసే స్థితిలో వున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

[illegible] సంవత్సరం ఆఖర్లో వాటిని పశ్చిమ తీరంలో పెద్దమొత్తంలో స్మగ్లర్లను పట్టుకోడానికి ఉపయోగించడం ప్రారంభించినప్పటి నుండీ వరుసగా వాటిలో ఏవో లోపాలు ఏర్పడుతూనే వున్నాయి.

ఈ సంవత్సరం మార్చి నెలలో ఆఖరిసారిగా ఆరుబోట్లు తెచ్చేవరకు, ఏవో లోపాలతో అదివరకటిబోట్లన్నీ పనిచెయ్యకుండానే వుండిపోయాయి.

ఇటీవల ప్రభుత్వం ఆ బోట్లు ఇచ్చిన నార్వే కంపెనీకి చెందిన నిపుణులను ఆ బోట్ల పరిశీలనకు రావించింది. వారు ఆ బోట్లను పరిశీలించి, ఆ బోట్లలో లోపాలు చాలావరకు కావాలని కొందరు సృష్టించినవేనని చెప్పినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి.

అధికార ప్రతినిధి ప్రకటన

20 స్పీడ్‌బోట్లలోను 10 బోట్లు చెడిపోయాయన్న వార్తను అధికార ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు. వాటిలో 14 బోట్లు పనిచేస్తున్నాయని చెప్పారు.

మిగిలిన ఆరుబోటలోను, "శక్తి" అనే బోటు స్మగ్లర్లను తరుముతూ వెడుతుండగా దానికి [illegible] పాడైపోయిందని అన్నారు.

ఆంధ్రా యూనివర్శిటీ స్నాతకోత్సవం నేడే

విశాఖపట్నం మే 30

ఆంధ్రా యూనివర్శిటీ స్నాతకోత్సవం రేపు జరుగుతుంది. కేంద్ర పరిశ్రమలు సరఫరాలశాఖమంత్రి శ్రీ టి. ఎ. పాయ్ స్నాతకోపన్యాసం ఇస్తారు.

దక్షిణప్రాంత రవాణా మంత్రుల సమావేశం

విశాఖపట్నం, మే 30

వచ్చేనెల మధ్యకాలంలో హైదరాబాద్‌లో దక్షిణప్రాంతం రవాణా మంత్రుల సమావేశం జరుగుతుందని రాష్ట్ర రవాణా కమిషనర్ శ్రీ సి. సీతాపతి నేడు ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

[illegible] వాహనాల సమస్య, రోడ్డు భద్రత, తదితర సమస్యలపై చర్చలు జరుగుతాయని ఆయన అన్నారు.

మహిళా రాజకీయ పాఠశాల విద్యార్థులకు సూచన

హైద్రాబాద్, మే 30

జూన్ ఒకటో తేదీ నుండి 7 వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రదేశ్ మహిళా రాజకీయ పాఠశాలను భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఒకటో తేదీ ఉదయం ప్రారంభిస్తారు.

పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం హిమాయత్‌నగర్‌కు చేరుకోవాలని మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి [illegible] తెలియజేశారు.

వివరాలకు 32,738 ఫోన్ [illegible] దిగా తెల్పారు.

చావన్ డమాస్కస్ రాక

డమాస్కస్ మే 30

సిరియాలో రెండురోజులపాటు పర్యటించే నిమిత్తం భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు ఇక్కడికి వచ్చారు.

శ్రీ చావన్‌కు సిరియా విదేశాంగమంత్రి అబ్దుల్ హలింఖాదమ్ స్వాగతం చెప్పారు.

1974 ఒప్పందం ప్రకారం సిరియాకు ఇజ్రాయిల్ అప్పగించిన గోలాన్ హైట్ ప్రాంతంలోని కునేత్రా పట్టణాన్ని శ్రీ చావన్ నేడు సందర్శించారు.

త్రాగితే తప్పేముంది....

కొలాద్, మే 30

త్రాగటం తప్పేమీకాదు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకరమైన సమస్యగా భావించదు అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చావన్ అభిప్రాయం.

అయితే ఈ త్రాగుడు, మాంసం తింటున్నామని ఎముకలు మెడలో వేసుకున్నట్లు వుండకూడదని, అవినీతి పద్ధతులద్వారా సంపాదించి త్రాగుడుకు అంతులేని ఖర్చు చేయకూడదని ఆయన సూచన.

పార్టీ నిబంధనావళిపై సంతకాలు చేసి తెగ త్రాగుతున్న చాలామంది కాంగ్రెస్ సభ్యులు తనకు తెలుసునని నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో అన్నారు. అయితే మరీ విచారకరమైన విషయమేమంటే విద్యార్థి లోకంకూడా ఈ దురలవాటు బారిన పడిందని ఆయన అన్నారు.

అతిసారంవల్ల 30 మంది మృతి

జియోపూర్, మే 30

కరువుకు గురైన కోరాపుట్ సబ్ డివిజన్‌లో అతిసారంవల్ల ఇంతవరకు 30 మంది చనిపోయారని జిల్లాకలెక్టర్ తెలియజేశారు.

80 వేల బేళ్ళ పాక్ ప్రత్తి

న్యూఢిల్లీ, మే 30

కరాచీనుండి భారత్‌కు 80 వేల బేళ్ళ ప్రత్తితో ఒకనౌక ఆదివారం బయలుదేరుతుందని పాక్ రేడియో నేడు ప్రకటించింది.

భారత్‌కు 200 వేల బేళ్ళ ప్రత్తిని ఎగుమతిచేసే ఒప్పందంపై గత జనవరిలో పాక్ సంతకం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం 100 వేల బేళ్ళ పాక్ నౌకల ద్వారా, 100 వేల బేళ్ళ భారత నౌకల ద్వారా రవాణా అవుతుంది.

ప్రజాచైతన్యాన్ని పెంపొందించే వర్గపోరాటాలు నిర్వహించండి

వ్యక్తిగత హింసావాదం, దుస్సాహసిక చర్యలు, విప్లవకార్యాచరణకు మార్గం కాజాలవని ఉగ్రవాదులకు శ్రీ చండ్ర రాజేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, మే 30

ఉగ్రవాదులు ప్రజా సంఘాలలో ప్రజలను సమీకరించి, ప్రజా పోరాటాలు నిర్వహించాలని, అటువంటి పోరాటాలు ప్రజలకు సహాయపడటం మాత్రమేకాక, వారిలో ప్రగతిశీలమైన రాజకీయ జ్ఞానం కలగచేస్తే, విప్లవ మార్గంలో పయనించేందుకు చైతన్యం పెంపొందడానికి సహాయపడతాయని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉగ్రవాదులకు విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా తెలిపారు:

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల ఉగ్రవాద గ్రూపుల కార్యకలాపాలు హెచ్చాయి. ఫలితంగానే కొన్ని ఘటనలు జరిగాయి. ఉగ్రవాద మిత్రుల చిత్తశుద్ధి విషయంలోను, వారి త్యాగశీలత విషయంలోను రెండు అభిప్రాయాలు ఎవరికీ వుండవు. అదే విధంగా భరించ శక్యం కాకుండా వున్న ప్రజల, ప్రత్యేకించి శ్రామిక ప్రజల జీవన పరిస్థితులను బాగుపరచేందుకై చేయవలసిన పోరాటావశ్యకత విషయంలోను ఎవరికీ భిన్నాభిప్రాయం లేదు. ప్రస్తుత సామాజిక ఆర్థిక వ్యవస్థలో విప్లవం వస్తేకాని పేదరికం, నిరుద్యోగం, అధిక ధరలతో సతమతమైపోయే శ్రామిక ప్రజల బాధలు నిర్మూలింపబడవు. కాని కొద్దిపాటి మిలిటెంటు చర్యలద్వారాగాని, లేక "వర్గ శత్రువుల నిర్మూలన" పేరుతో కొద్దిమంది భూస్వాములను వ్యక్తిగతంగా హతం చెయ్యడానికి పూనుకున్నందువల్లగాని ప్రస్తుత సామాజిక, ఆర్థిక వ్యవస్థలో అటువంటి విప్లవ పరిణామం రాదని స్పష్టంగా ప్రకటించవలసి వుంది.

ప్రజాపోరాటాలను అణచివేసేందుకు అవకాశం

అంతేకాదు, అటువంటి చర్యలవల్ల, ప్రతి సమరశీల ప్రజా వ్యవసాయ పోరాటాన్ని నక్సలైట్ల చర్యగా ముద్రవేసి ప్రజాపోరాటాన్ని, ప్రత్యేకించి రైతాంగాన్ని, మధ్యతరగతి ప్రజలను గందరగోళపరచి, ఆ పోరాటాలను ఇనుప పిడికిలితో అణచి వెయ్యడానికి అభివృద్ధి నిరోధక స్వార్థపర శక్తులకు, ప్రభుత్వానికి, నిరంకుశోద్యోగి వర్గానికి అవకాశం కలగచేస్తుంది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి 127 సంవత్సరాల చరిత్ర వుంది. దాని నాయకత్వం క్రింద అనేక విప్లవాలు జరిగాయి. కొన్ని విప్లవాలు విఫలమయాయి. కొన్ని విజయం సాధించాయి. నేడు 14 దేశాలలో ప్రపంచ మానవాళిలో మూడవ వంతు ప్రజలకు సోషలిజం నెలకొల్పబడింది. వారి కష్టాలకు స్వస్తిచెప్పి, సంతోషకరమైన జీవితం ఏర్పాటు చెయబడింది. ఇదే సమయంలో యావత్తు పెట్టుబడిదారీ ప్రపంచం ఆర్థిక, రాజకీయ, సైనిక, నైతిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. సామ్రాజ్యవాద దాసత్వం క్రింద బాధపడుతున్న అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాయి.

అచిరకాలంలోనే ఇంకా మిగిలివున్న కొద్దిదేశాలుకూడా స్వాతంత్ర్యాన్ని సాధించుకుంటాయి. సామ్రాజ్యవాదం [illegible] చేయబడుతుంది. ప్రపంచ సోషలిస్టు, ప్రజాతంత్ర శక్తులు విజయపథంలో పురోగమిస్తున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదుల ఓటమి, వీర వియత్నాం ప్రజల మహత్తర విజయాలు మనలందరినీ ఉత్తేజపరుస్తున్నాయి.

ఉగ్రవాద మిత్రులకు విజ్ఞప్తి

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అధ్యయనం చేసి, అందులోని మహత్తర అనుభవాలను ఆకళింపుచేసుకోవలసిందిగా ఉగ్రవాద మిత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ సోషలిస్టు విప్లవమూ అంతగా చెప్పాలంటే ఏ విప్లవమూ, దుస్సాహసిక కార్యకలాపాలద్వారాను, వ్యక్తిగత హింసావాదం ద్వారాను జయప్రదంకాలేదు. విప్లవ పార్టీల నాయకత్వంక్రింద ప్రజలే విప్లవాలు జరిపారు. కాని కొద్దిమంది వీరులు మాత్రం కాదు. అటువంటి ఉగ్రవాద కార్యకలాపాలు విప్లవ ప్రజా ఉద్యమాలకు హాని మాత్రమే చేశాయని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ దీర్ఘకాల చరిత్ర మనకు స్పష్టంగా తెలియ చేస్తోంది.

గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న మీ ఉద్యమాన్ని గురించే ఆలోచించండి. ప్రజల మనస్సులను ఆకర్షించడంలో అది ఎందుకు విఫలమైంది? మీ ఉద్యమంలో ప్రజలు ఎందుకు పాల్గొనడంలేదు? [illegible] మార్గం ఎన్నుకొనే అటువంటి కార్యకలాపాలను పరిత్యజించవలసిందిగా ఉగ్రవాద మిత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా సంఘాలలో ప్రజలను సమీకరించి, ప్రజా పోరాటాలను నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ పోరాటాలు ప్రజలకు కొంతవరకు సహాయపడటమే కాకుండా, ప్రజలలో క్రమబద్ధమైన రాజకీయ జ్ఞానం కలగచేస్తే, వారిలో చైతన్యాన్ని పెంపొందించి, వారు విప్లవ పంథాలో పయనించేందుకు అవి సహాయ పడతాయి.

ఐక్యకార్యాచరణలో కలిసిరావలసిందిగా విజ్ఞప్తి

భారత కమ్యూనిస్టు పార్టీ, భూ గరిష్ఠ పరిమితి చట్టాల అమలుకు, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ కోసం, మన ప్రాంతంలో అమెరికా సామ్రాజ్య వాదుల కుట్రలకు వ్యతిరేకంగా, మూడు జాతీయ ఉద్యమాలను, పోరాటాలను నిర్వహిస్తోంది. ప్రజల తక్షణ సమస్యలపై అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో ఐక్య ప్రజా కార్యాచరణను నిర్వహించేందుకు మేం కృషి చేస్తున్నాం. అటువంటి ఐక్య కార్యాచరణలో ఉగ్రవాద మిత్రులు కలిసివస్తే మేం సంతోషిస్తాం.

సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రపంచ శాంతి, సోషలిస్టుదేశాలతో మైత్రికి సంబంధించిన అంశాలపై కాంగ్రెసులోని అభివృద్ధికర శక్తులతో మేం సహకరిస్తున్నప్పటికీ, కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను, చర్యలను వ్యతిరేకంగా ప్రజా కార్యాచరణను, పోరాటాలను నిర్వహించడంలో మేం ఎవరికీ తీసిపోము [illegible] దలచుకున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వం పేరుతో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా అత్యాచారాలు జరిపినప్పుడు మా పార్టీ ప్రతిఘటంగా పెద్దపెట్టున నిరసన తెలియజేసిన విషయంకూడా నేను స్పష్టం చెయ్యదలచుకున్నాను. వారిపైన పెట్టిన కేసుల్లో మా పార్టీ డిఫెన్సు ఏర్పాట్లు చేసింది. మరణ శిక్షలు విధింపబడిన వారి ప్రాణాల రక్షణకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేసింది. వారి సిద్ధాంతాలు, పద్ధతులతో మేం విభేదిస్తున్నప్పటికీ, వారు అభిప్రాయాలవల్ల [illegible] కలవారని మేం భావించినందువల్ల మేం అలా చేశాం.

శ్రామిక ప్రజల ప్రయోజనాల దృష్ట్యాను, వారి కష్టాలను నిర్మూలించాలని వారు యోచిస్తున్నందునను, ఉగ్రవాద మిత్రులు అవాస్తవికమైన, హానికరమైన వారి విధానాలను, కార్యకలాపాలను మార్చుకుంటారని ఆశిస్తున్నాము.

పొట్టకూటికి.........

కలకత్తా, మే 30

చిత్తుకాగితాలు, పగిలిపోయిన అద్దాలు, కార్డులు, కొన్నిరకాల చిన్నచిన్న వస్తువులు అమ్ముకుంటూ పేవ్‌మెంటుపై బతికేవారు కలకత్తా మహానగరంలో దాదాపు 50 వేల మంది ఉన్నారు.

ఇందులో 66 శాతం మందిదుర్భరమైన ఆర్థిక సామాజిక, రాజకీయ పరిస్థితులకు లోనై చుట్టుపక్కల జిల్లాలనుంచి వచ్చినవారే. 33 శాతం మాత్రం బీహార్, యు. పి., బంగ్లాదేశ్‌లనుంచి వలస వచ్చినవారు.

ఇటీవల కలకత్తా మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికార్లు జరిపిన సర్వేలో పై విషయం వెల్లడైంది. మొత్తం 30 వేల మందిని ఆ సంస్థ అధికారులు ఇంటర్వ్యూ చేశారట.

సర్వేలో కొన్ని హృదయ విదారకమైన సత్యాలు వెల్లడయ్యాయి.

వలస వచ్చిన ప్రారంభంలో వేలాది మంది యువతీయువకులు గౌరవప్రదంగా బతకాలనుకున్నవారే. అందుకోసం చిత్తశుద్ధితో కృషి చేశారుకూడా. అయితే పరిస్థితులను జయించడం అంతతేలికైన విషయమేమీకాదు.

దహించుకపోతున్న ఆకలి [illegible], అటు పని దొరకక, అధికార్ల దాష్టీకం, ఏ దిక్కూనుంచి దయ, సానుభూతి లభించకపోవడం వగైరా కారణాల మూలంగా వారిలో అత్యధికులు తమ ఇష్టానికి వ్యతిరేకంగానే క్రమేణా దొంగలుగా, రౌడీలుగా, వేశ్యలుగా, వేశ్యాగృహాలు నడిపే వ్యక్తులుగా ఇంకా వివిధ రకాల సామాజిక వ్యతిరేక శక్తులుగా తయారయ్యారు.

నగరంలోని ఇలాంటి మొత్తం అనాధలో దాదాపు 19 శాతంఅంగవికలురట. మరో 30 శాతం క్షయ, ఉబ్బసం, కాన్సర్ లాంటి భయానకమైన దీర్ఘ వ్యాధులతో అల్లాడి పోతున్న వారేనట. మరో 11 శాతం అనాధలు ఏదోరకంగా మతిస్థిమితం తప్పినవారు.

ఈ అనాధలు సర్వసాధారణంగా గుంపులుగా నగరానికి వస్తుంటారు. వారిలో అవివాహితులు సంఖ్యతక్కువే. ఈ అనాధల్లో నూటికి ఇరవై మంది భిక్షమెత్తుకొని బతుకుతున్నారు. మిగతావారు చెత్తకాగితాలు, పగిలిపోయిన గాజులు, [illegible] వస్తువులు అమ్ముకుని బతుకుతున్నారు.

నగర శరీరంపై వ్రణాల్లాంటి ఈ అనాధల సంఖ్య 1971 లో కలకత్తాలో 43 వేలు మాత్రమేకాగా ఇప్పుడది 50 వేలకు మించిపోయింది.

ఎరువుల పంపిణీపై కంట్రోల్ తొలగింపు

డాక్టర్ ముఖర్జీ సూచన

న్యూఢిల్లీ, మే 30

పేరుకుపోతున్న ఎరువులనిల్వల సమస్యను పరిష్కరించడానికి ఎరువుల పంపిణీపై గల కంట్రోళ్ళను, ఆంక్షలను తొలగించాలని ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ ఎస్. కె. ముఖర్జీ నేడిక్కడ సూచించారు.

ఉత్పత్తిదార్లకే ఎరువుల పంపిణీ బాధ్యతను కూడా అప్పగించాలని ఆయన పత్రికా సమావేశంలో అన్నారు.

రాష్ట్రంలో 30 లక్షల కొత్త ఓటర్లు

ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీసీట్లు పెంపు

హైదరాబాద్, మే 30

రాష్ట్రంలో అదనంగా దాదాపు 30 లక్షల మంది కొత్తగా వోటర్ల జాబితాలో నమోదు చేయబడినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికావిలేకరులకు తెలియజేశారు.

గత ఎన్నికల నాటికి మొత్తం వోటర్ల సంఖ్య దాదాపు 2.45 కోట్లుకాగా సవరించి తయారుచేసిన సమగ్ర వోటర్ల జాబితా ప్రకారం ఈ సంఖ్య దాదాపు 2.75 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు.

ఎలక్షన్ కమిషన్ ఆదేశంమేరకు సమగ్రవోటర్ల జాబితాను జూన్ చివరినాటికి ప్రచురించడం పూర్తిఅవుతుందని చెప్పారు.

నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ఒక పార్లమెంటు సీటు, 7 అసెంబ్లీ సీట్లు అదనంగా వచ్చాయని చెప్పారు.

సమగ్రవోటర్ల జాబితాలనుఅధిక భాగం తెలుగులో ప్రచురిస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. జంటనగరాల నియోజకవర్గాల వరకు ఇంగ్లీషు, తెలుగు భాషలో, మహారాష్ట్ర సరిహద్దు నియోజకవర్గాలైన బోథ్, ముథోల్ (ఆదిలాబాదుజిల్లా) జుక్కల్లు (నిజామాబాద్‌జిల్లా) వోటర్ల జాబితాలను తెలుగు, మరాఠీ భాషల్లో ప్రచురిస్తున్నట్లు వెల్లడించారు.

గతంలో 41 పార్లమెంటు సీట్లకు అదనంగా హనుమకొండ పార్లమెంటు సీటు ఏర్పడింది.

పునర్ వ్యవస్థీకరణ ప్రకారం శ్రీకాకుళం జిల్లా అసెంబ్లీ సీట్లలో ఒకసీటు తగ్గింది. తూర్పుగోదావరి జిల్లాలో ఒకసీటు అధికమైంది. కర్నూలు, హైద్రాబాద్ సిటి, సికిందరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఒక్కొక్క అసెంబ్లీ సీటు అధికమైంది.

ఒక ప్రశ్నకు జవాబుగా ఎన్నికలు ఏ సమయంలో పెట్టినా నిర్వహించడానికి తాము సిద్ధంగా వున్నామని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

నిర్ణీత సమయం ప్రకారం 1976 లో పార్లమెంటుకు 1977 లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సివుంది.

పత్రికా ఉద్యోగుల సమ్మె వాయిదా

న్యూఢిల్లీ, మే 29

నాన్ జర్నలిస్టులకు త్వరితగతిన వేజ్‌బోర్డు నియమించడం జరుగుతుందని కార్మిక మంత్రి హామి ఇచ్చిన దృష్ట్యా మే 31 న ఢిల్లీ పత్రికా ఉద్యోగులు జరుపతలచిన సమ్మెను పత్రికా ఉద్యోగుల సమన్వయ కమిటీ వాయిదా వేసింది.

ఈదఫా దక్షిణ ధృవానికి....

ఖాట్మండ్ మే 28

హిమాలయ వెళ్ళి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకున్నాక దక్షిణ ధృవానికి వెళ్ళాలనుకుంటున్నానని ఇటీవల ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన జపాన్ మహిళ తాబే నేడిక్కడ అన్నారు.

"[illegible] కొంత విశ్రాంతి కావాలనిపిస్తుంది" అన్నారు ఆమె.

యవ్వనం పువ్వులాంటిది!
జీవితం రవ్వలాంటిది!
లోకమే నీదిరా...
చూసిన వారంతా ఒకటే మాట...
చాలా బాగుంది!
మీ సంసారంతో చూసి ఆనందించండి!
అనిల్ ప్రొడక్షన్స్
సింగపూర్ రౌడీస్ట్రోయ్!
నేను బిచ్చుల పిడుగునురోయ్!
సరుకులు కల్తీ చేసేవాళ్లను
నిలువున చర్మం చీరేస్తాను
కుట్రలు పన్నే గుంటనక్కలను
పీకపట్టుకొని నొక్కేస్తాను!
సంసారం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత-దర్శకుడు: తాతినేని ప్రకాశరావు
ఆంధ్రా: తారకరామా, నైజాం: శ్రీతారకరామా, సీడెడ్: నవభారత్

విశాలాంధ్ర

1975 మే 31 శనివారం

ఎరువుల నిల్వలు

క్రొత్త వంగడాల కోసం ఎక్కువ ఎరువులు వేయడం సర్వసామాన్యమైన నేటిపరిస్థితుల్లో ఎరువులు సకాలంలో సరియైన రేట్లకు దొరుకక విపరీతమైన బ్లాక్ మార్కెట్ రేట్లకు కొనలేక రైతాంగం ఒక్కొక్కప్పుడు నానా అవస్థలు పడుతున్నారు. అసలు సామాన్య రైతాంగానికి ఎరువులు అందరానివిగా తయారయ్యాయి. కాని, మరోవైపు దేశంలో ఎరువుల నిల్వలు ఎక్కువైపోయాయనీ ఉత్పత్తిదారుల వద్ద, పంపిణీదారుల వద్ద విడుదల కాకుండా ఎరువులు మిగిలిపోతున్నాయని ప్రభుత్వ వర్గాల ప్రకటనలు, వార్తలు వెలువడుతున్నాయి.

ఇటువంటి వైపరీత్యం ఎందుకు ఏర్పడినట్లు? ఉన్నట్టుండి దేశ అవసరాలకు మించిపోయి మన దేశంలో ఎరువుల నిల్వలు పెరిగిపోయినవా? లేక విపరీతంగా ఉత్పత్తి పెరిగినదా?

నిజం చెప్పాలంటే దేశ అవసరాలకు మించిపోయి ఎరువుల నిల్వలు పెరగలేదు ఉత్పత్తి మించిపోనూ లేదు మన దేశంలో పంటలు అధికంగా పండించవలసిన దృష్ట్యా, శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులు ఆనాటి కానాడు ఎక్కువ అవుతున్న దృష్ట్యా సరియైన ధరలకు సకాలంలో రైతులకు ఎరువులు సరఫరా చేస్తే నేటికంటే ఎక్కువగానే ఎరువులు కావాల్సి వుంటుంది.

కాని ప్రభుత్వం అవలంబించుతున్న అవకతవక విధానాల వలననే ఎరువుల విషయంలో నేటి విచిత్ర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాల మార్కెట్లతో మనకున్న లావాదేవీల వలన విపరీతమైన ధరలకు ఎరువులను దిగుమతి చేసుకోవడం జరిగింది. అందుకే దేశీయంగా ఉత్పత్తి అవుతున్న ఎరువుల ధరలనుకూడా ప్రభుత్వం కృత్రిమంగా పెంచవలసి వచ్చింది. మనం హెచ్చురేటు పెట్టి కొనడానికి ఎరువుల ఒప్పందం కుదుర్చుకోగానే పెట్టుబడిదారీ దేశాల మార్కెట్లో ఎరువుల ధరలు పడిపోయాయి. అందువలన మనదేశం కోట్లకు కోట్లు నష్టపడ్డం జరిగింది. దేశంలో ఎరువులు హెచ్చు ధరలకు అమ్మక తప్పని పరిస్థితి ఏర్పడింది

ఇంత హెచ్చు ధరలకు పేద, మధ్య తరగతి రైతాంగం ఎరువులు కొనలేక పోతున్నారు. అంతేకాక నేడు రైతాంగానికి వ్యవసాయ రుణాలు సక్రమంగా అందడం లేదు నూటికి 10 మందిగా వున్న భూస్వామ్య, ధనవంత వర్గాలకే తప్ప నూటికి 90 మందిగా వున్న సామాన్య రైతాంగానికి ఎరువులు కొనడానికికూడా డబ్బు లేకపోతోంది బ్లాక్ మార్కెట్ రేట్లకు ఎరువులు కొనివేసి నీటి సరఫరా సక్రమంగా లేక, చీడలు, దోమకాటు వలన పంటలు దెబ్బతిని రైతాంగం ఒడుదుడుకులకు లోనవుతూంది. దీనితోడు దేశంలో పలు చోట్ల దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి ఆ ప్రాంతాలలో వ్యవసాయాలు మూలపడ్డాయి. పంపిణీ విధానంలో లోపాలవల్ల అనేక సందర్భాలలో ఎరువులు వ్యవసాయ తరుణం దాటిన తరువాత కాని చేతికి రావడం లేదు పంపిణీలో జరిగే అవినీతి, అక్రమాలు సంగతి చెప్పనే అక్కర లేదు

అందుచే ఎరువులు విడుదల కాకుండా నిల్వపడిపోతున్నాయి. అటు ప్రభుత్వం అవలంబించే అవకతవక దిగుమతి విధానం వలన, కృత్రిమంగా హెచ్చుధరలు నిర్ణయించే విధానం వలన, లోపభూయిష్టమైన సరఫరా పంపిణీ విధానాల వలన తప్పితే, మన దేశ అవసరాలకు మించికొల్లలుగా ఎరువులు లభించడంవల్ల కాదు. "అంగట్లో అన్నీ వున్నాయి కాని అల్లుడు నోట్లో శని" అన్నట్లు మార్కెట్లో ఎరువులు వున్నా అవి రైతాంగానికి అందుబాటైన ధరలలో లేకపోవడ వలన సక్రమంగా, సకాలములో పంపిణీ చేయక పోవటం వల్లనే నేడు విపరీత పరిస్థితి ఏర్పడింది.

ఎరువుల రంగంలో ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది. ఇటువంటి అవకతవక విధానాలకు స్వస్తిచెప్పి, ప్రజానుకూల విధానాలద్వారా రైతాంగానికి ఎరువులను అందిచవలసిన అవసరం ఉంది.

గుంటూరులో అగ్నిప్రమాదం

150 ఇళ్ళు పూర్తిగా దగ్ధం

గుంటూరు, మే 29

గుంటూరులో [illegible] ప్రాంతంలో గల ఇందిరా నగరంలో అగ్నిప్రమాదం సంభవించి 150 ఇండ్లు పూర్తిగా తగులబడ్డాయి.

అగ్నిప్రమాదం వార్త అందిన వెంటనే అగ్నిమాపకదళం వచ్చి మంటలను ఆర్పివేసింది

ప్రమాదం వల్ల 250 కి పైగా పేద కుటుంబాలు నిర్వాసితులైనారు.

గృహాలు కోల్పోయిన వారికి రు. 100 లు, ఇండ్లు దెబ్బతిన్న వారికి రు. 50 లు చొప్పున జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య నగదు సహాయాన్ని అందచేశారు.

టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌గా కె. మధు

విజయవాడ మే 28

విజయవాడ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను శ్రీ కె. మధు [illegible] సాధించారు

ఫైనల్స్‌లో మధు ఆసక్తికరంగా జరిగిన గేమ్‌లో 21.17 18.21, 21.19 16.21 21.14 స్కోరుతో శ్రీ కె. శ్రీనివాసరావును ఓడించారు.

డబుల్స్ ఫైనల్స్‌లో కె. శ్రీనివాసరావు లాల్‌ప్రతాప్‌లు 21.19 17.21, 21.15 స్కోరుతో బాలకృష్ణ, సుధాకర రావులను ఓడించారు,

లేడీస్ సింగిల్స్, ఫైనల్స్‌లో శ్రీ. పద్మ లక్ష్మి అఖిలక్ష్మిని ఓడించారు.

నేటి సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో సబ్ కలెక్టరు శ్రీ యస్. [illegible] విజేతలకు బహుమతులు అందించారు.

గుజరాత్‌లో నిరుద్యోగం

అహమ్మదాబాద్ మే 30

గుజరాత్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, దినదినానికి తీవ్రమవుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం ప్రధాన కర్తవ్యంగా ఉంటుంది.

ఆ రాష్ట్రంలో అశాంతి ప్రబలడానికి ప్రధాన కారణం విద్యాధిక వర్గంలో విస్తరిస్తున్న నిరుద్యోగమేనని గుజరాత్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ [illegible] ధోలాకియా ఇటీవల తాము జరిపిన సర్వేలో వెల్లడించారు.

గుజరాత్‌లో 1968లో నిరుద్యోగ విద్యాధికుల సంఖ్య 58,555 కాగా అది 1973 కల్లా 117,850కి పెరిగింది. అంటే అయిదేళ్ళలో 100 శాతం పెరిగిందన్నమాట.

సర్వేలో ఇంకా ఈ క్రింది విషయాలు వెల్లడయ్యాయి :

పశ్చిమ భారత్‌లో గుజరాత్ పెద్ద వాణిజ్య కేంద్రం అయినప్పటికీ అక్కడ బి. కాం, పోస్టు గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం ప్రబలిపోతోంది.

1968-1973 మధ్య వారిలో నిరుద్యోగం దాదాపు 400 శాతం పెరిగింది

ఇదే కాలంలో ఆర్ట్సు గ్రాడ్యుయేట్లలో, పోస్టు గ్రాడ్యుయేట్లలో 200 శాతం నిరుద్యోగం పెరిగింది

ఇదే కాలంలో 1600 మంది బి ఇడి పట్టభద్రులు నిరుద్యోగభూతం బారిపడ్డారు

నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఉపాధి కల్పనా రేటు ఏటా 4 శాతం పెరిగినప్పటికి అదేకాలంలో నిరుద్యోగం ఏటా 20 శాతం పెరిగింది.

అయిదవ ప్రణాళిక కాలంలో దాదాపు 4 లక్షలమంది విద్యాధికులు నిరుద్యోగులలో కలుస్తారని, అప్పటికి 12లేక 13 లక్షల మందికి ఉద్యోగ వసతి అవకాశాలు ఏర్పడతాయని ప్రొఫెసర్ ధోలాకియా తెలిపారు.

ఇప్పటినుంచే ఉపాధికల్పన ప్రాముఖ్యం గల పథకాలు, కార్యక్రమాలు చేపడితే తప్ప నిరుద్యోగ సమస్య చెయ్యిదాటిపో వచ్చునని హెచ్చరించారు

కొన్ని ప్రైవేట్ కాలేజీలు టీచర్లను రిట్రెంచ్ చేయడం ప్రారంభించాయని దానితో వచ్చే కొద్దిమాసాల్లోనే నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమవుతుందని ఆయన హెచ్చరించారు,

రు. 1.5 కోట్లు మంజూరు

కాకతీయ యూనివర్సిటీ ఏర్పాటుకు

హైదరాబాద్. మే 30

వచ్చే విద్యా సంవత్సరం నుండి వరంగల్లులో ప్రారంభించనున్న కాకతీయ విశ్వవిద్యాలయానికి కోటిన్నర రూపాయలు వెంటనే విడుదల చేయడానికి నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆయనను కలుసుకొన్న వరంగల్లు పౌరుల ప్రతినిధి వర్గానికి తెలియచేశారు.

రానున్న రెండు సంవత్సరాల్లో యీ క్రొత్త విశ్వవిద్యాలయానికి మరో కోటి రూపాయలు ఖర్చుచేయడం జరుగుతుందని కూడా ఆయన తెల్పారు

రాష్ట్ర పంచాయతీ రాజ్ మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజారావు నాయకత్వాన వరంగల్లు జిల్లాకు చెందిన శాసన సభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు వివిధ పంచాయతీ సమితుల అధ్యక్షులతో కూడిన ప్రతినిధివర్గం నిన్న ముఖ్యమంత్రిని కలుసుకొని ఒక వినతిపత్రం సమర్పించింది.

వచ్చే విద్యా సంవత్సరం నుండి విశ్వవిద్యాలయం పనిచేయడం ప్రారంభిస్తుందని, క్రమేణా అనుబంధ విశ్వవిద్యాలయంగా మార్చడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీ యతిరాజారావు ఒక ప్రకటనలో తెలియ చేశారు.

ఆ వినతి పత్రంలో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని కళాశాలలను ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలని, ఉపాధ్యక్షునిగా స్థానిక విద్యావేత్తనే నియమించాలని ప్రతినిధి వర్గం కోరింది,

ఫిన్లాండులో మధ్యంతర ఎన్నికలు

హెల్సింకి మే 30

వచ్చే సెప్టెంబరులో ఫిన్లాండులో మధ్యంతర ఎన్నికలు జరుగవచ్చునని భావిస్తున్నారు.

పార్లమెంటును రద్దుచేసి సాధ్యమైనంత త్వరలో ఎన్నికలను జరుపవలసిందిగా ప్రభుత్వం నిన్న అధ్యక్షుడు ఉరో కెకొనెన్‌ను కోరింది.

దినదినానికి సంక్లిష్టమౌతున్న ఆర్థిక పరిస్థితిని అదుపులో పెట్టే నూతన మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా మధ్యంతర ఎన్నికలు జరిపించాలని ప్రస్తుత ప్రభుత్వం కోరింది.

జూలై 15 న విద్యుత్ సిబ్బంది సమ్మె

న్యూఢిల్లీ, మే 29

జూలై 15 వ తేదీన విద్యుత్ సిబ్బంది దేశవ్యాప్తంగా సమ్మె చేయనున్నారు.

నిన్న ఇక్కడ సమావేశమైన విద్యుత్ సిబ్బంది యూనియన్ల సంయుక్త కార్యాచరణ సమితి ఈ మేరకు పిలుపు ఇచ్చింది.

వేతనం, కరువుభత్యం, ఇంటి అద్దె అలవెన్సు పెంపునతోపాటు కాజువల్ లేబరు [illegible] డిమాండ్ చేస్తూ వారు సమ్మె చేయనున్నారు.

క్యాస్ట్రో హత్యకు 100 సార్లు విఫల యత్నం

లండన్, మే 31

గత 15 సంవత్సరాల కాలంలో క్యూబా ప్రధాన మంత్రి ఫెడెల్ కాస్ట్రో హత్యకు అమెరికా గూఢచారి శాఖ (సి ఐ ఏ) ఏజెంట్లు కనీసం 100 సార్లైనా ప్రయత్నం చేశారని క్యూబా డిప్యూటీ ప్రధాన మంత్రి కార్లోస్ రాఫెల్ రోడ్రిగ్స్ నిన్న రాత్రి ఇక్కడ బయట పెట్టారు

క్యూబా ప్రధాని కాస్ట్రోను హత్య చేయడానికి సి. ఐ. ఎ. ఏజెంట్లు బాంబులు, తుపాకులు, విషం కూడా ఉపయోగించారని బి. బి. సి. కి ఇంటర్వ్యూ యిస్తూ చెప్పారు.

1960 నుండి 1965 వ సంవత్సరం వరకు సి. ఐ. ఎ. కాస్ట్రో హత్యకు నిరవధికంగా ప్రయత్నాలు చేస్తూనే వుందని గత వారం లండన్ సందర్శించిన రోడ్రిగ్స్ అన్నారు. తర్వాత, క్యూబాలో సి. ఐ ఎ కి తగినంత మంది ప్రజలు దొరకలేదని, అందుచే బయటి నుండి క్యూబాకు మనుష్యులను తీసుకురావలసి వచ్చిందని అన్నారు.

సి ఐ ఎ ప్రయత్నాలు విఫలం అవడానికి క్యూబా ప్రభుత్వ కొంతమంది సి. ఐ. ఎ. లో చేరడమే కారణం అయివుంటుందని తాను భావిస్తున్నట్లు సూచన ప్రాయంగా తెలిపారు.

యు-2 అమెరికా గూఢచారి విమానం పతనం

వాషింగ్టన్, మే 29

పశ్చిమ జర్మనీలోని [illegible] వద్ద అమెరికా యు-2 గూఢచారి విమానం చాలా ఎత్తునుండి నిటారుగా కూలిపోయినట్లు యూరప్‌లోని అమెరికా సైనిక దళాల కార్యాలయం సట్‌గార్డులో ధృవీకరించింది.

యు 2 గూఢచారి విమానంలోని పైలట్ పారాచూట్ ద్వారా క్రిందికి దిగినట్లు, వెయిస్‌బేడెన్‌లోని అమెరికా సైనిక ఆసుపత్రిలో ఆరోగ్యంగానే వున్నట్లు యూరప్ సైనిక కార్యాలయ ప్రకటనలో తెలిపింది.

కాంబోడియాలో రబ్బరుతోటలు జాతీయం

హనోయ్. మే 29

కాంబోడియాలో రబ్బరుతోటల జాతీయకరణ కార్యక్రమం పూర్తయింది.

నాంపెన్ రేడియో ప్రసారాన్ని ఉటంకిస్తూ టాస్ ఈ విషయం తెలిపింది

బిపిన్‌పాల్ దాస్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, మే 30

విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి బిపిన్ పాల్‌దాస్ జూన్ 1 నుంచి 21 వరకు కెన్యా, మారిషస్ సూడాన్, టాంజానియా జాంబియాలలో పర్యటిస్తారు.

కేరళలో రు. 100 కోట్లతో లఘుపరిశ్రమలు

పరిశ్రమల మంత్రి వెల్లడి

కొచ్చిన్, మే 29

వచ్చే నాలుగు సంవత్సరాల్లో వంద కోట్ల రూపాయలతో 10 వేల లఘుపరిశ్రమలను స్థాపించుటకు, మూతపడిన 2500 పరిశ్రమలను తిరిగి పనిచేయించుటకు కేరళ ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు చేయనున్నది.

ఈ విషయాన్ని నేడిక్కడ జిల్లా స్థాయి లఘు పరిశ్రమల సదస్సును ప్రారంభిస్తూ కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ తెలియచేసారు.

ఈ పథకానికి అయ్యే వ్యయంలో 30 శాతం బ్యాంకుల నుండి, మిగిలిన 20 శాతంలో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం పారిశ్రామిక వేత్తలు భరించాల్సి వుంటుందని అన్నారు.

పథకానికి ఆర్థిక సహాయం చేసేందుకు అవసరమైన నివేదికలను బ్యాంకులు సిద్ధంచేయాలని ఆయన కోరారు.

ఈ పథకం అమలు జరిగితే లక్ష మంది గ్రామీణ ప్రజలకు ఉపాధిఅవకాశాలు లభ్యమవుతాయని, రాష్ట్రంలోని 960 పంచాయితీలకు సగటున 10 లఘు పరిశ్రమలతో ఒక మినీఎస్టేట్ ఏర్పడి పారిశ్రామికాభివృద్ధికి అవకాశం కలుగుతుందని అన్నారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన ఆర్థిక మంత్రి శ్రీ కె. జి. అడియోడి మాట్లాడుతూ రాష్ట్రంలో లఘుపరిశ్రమలను అభివృద్ధి [illegible] అవకాశాలు వుండటం తెలిపారు.

మతకల్లోలాలలో జనసంఘ్ హస్తం

గుజరాత్ సభల్లో ప్రధాని విమర్శ

డెహ్‌పూర్, మే 30

దేశంలోని కొన్ని ప్రాంతాలలో తరచుగా మతకల్లోలాలకు దారితీసే వాతావరణాన్ని జనసంఘ్ సృష్టిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు జునాగడ్, రాజ్‌కోట్ జిల్లాలోని ఎన్నికల సభలలో ప్రసంగిస్తూ అన్నారు.

మతకల్లోలాల ఘటనలపై విచారణ జరిపిన ప్రతిసందర్భంలోనూ అందులో జనసంఘ్ హస్తమున్నదని తేలిందని ఆమె అన్నారు

భివాండిలో జరిగిన లూటీలు, గృహదహనాలలో జనసంఘ్ హస్తమున్నట్లు విచారణలో తేలిందని ఆమె అన్నారు.

జనసంఘ్‌కు ఆర్. ఎస్. ఎస్. తో సన్నిహిత సంబంధాలున్నాయనీ, యువకులకు ఆర్. ఎస్. ఎస్. లాఠీ త్రిప్పటం, కత్తిసాధన నేర్పుతున్నదనీ, అటువంటి శిక్షణవల్ల యువకుల మనస్తత్వాలపై వుండగల ప్రభావాన్ని వూహించడం కష్టమేమీ కాదని ఆమె అన్నారు

జనసంఘ్‌తో మా పార్టీకి తగవు ఏమి లేదు. దేశాన్ని బలహీనపరిచే దాని సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాత్రమే మా ఫిర్యాదు అని ఆమె అన్నారు

కె. ఎం. ఎల్. పి. పై విమర్శ

కిసాన్ మజ్దూర్ పార్టీకి చెందిన శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను విమర్శిస్తూ కె. ఎం. ఎల్. పి. [illegible] శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ప్రభుత్వాలను విఘ్నం చేయటంతప్ప పనిచేయలేదని ఆమె అన్నారు.

పోర్‌బందర్, కౌటియాన ఉపలేట, ధోరాజీలలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం ప్రధాని యిక్కడికి వచ్చారు.

చిమన్‌భాయ్‌పై ప్రధాని విమర్శ

వీరంగం, మే 29

గుజరాత్‌లో అస్థిరతకు కె. ఎం. ఎల్. పి. నాయకుడు శ్రీ చిమన్‌భాయ్ పటేల్ [illegible] కారకులని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు విమర్శించారు. తన కోర్కెలను తీర్చుకొనే నిమిత్తం శ్రీ ఘనశ్యామ్ ఓజా నాయకత్వానగల మంత్రివర్గాన్ని శ్రీ పటేల్ కూల్చదోశారని అన్నారు.

అహమ్మదాబాద్, సురేంద్రనగర్ జిల్లాలలో అనేక బహిరంగసభలలో ప్రధాని ప్రసంగించారు. రద్దయిన శాసనసభలో కాంగ్రెసుకు మంచి మెజారిటీ వున్నప్పటికీ, మంత్రివర్గం చాలాకాలం కొనసాగలేక పోవటానికి శ్రీ పటేల్ ముఖ్యమంత్రి కావాలని అనుకోవటమేనని అన్నారు

విద్యార్థుల ఆందోళన అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ పటేల్, తరువాత పార్టీ నుండి విడిపోయి, [illegible] తో కొత్త పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు

మురార్జీ దేశాయ్ బండారం

శ్రీ మురార్జీ దేశాయ్ నాయకత్వానగల జనతా ఫ్రంట్‌ను ప్రధాని విమర్శించారు. జనసంఘ్ ఆర్. యస్. యస్. లతో చేతులు కలిపిన శ్రీ దేశాయ్ గాంధీజీ బోధనలను, సిద్ధాంతాలను అనుసరిస్తున్నానని చెప్పటం హాస్యాస్పదంగావుందని అన్నారు. ఈ కలయికవల్ల లాభపడేది జనసంఘ్ మాత్రమేనని చెప్పారు.

కాంగ్రెస అధ్యక్ష పదవి

కాంగ్రెసుపార్టీ అధ్యక్ష పదవిని స్వీకరించాలని తాను భావించడంలేదని శ్రీమతి గాంధీ [illegible] విలేకరుల ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించే ప్రశ్నే లేదని అన్నారు.

నాంబియాలోకి గుత్త పెట్టుబడిదార్ల చొరబాటు

న్యూయార్క్, మే 30

నాంబియా [illegible] దక్షిణ ప్రాంతంలోని సహజ వనరులను నిలువు దోపిడీ చేసేందుకు [illegible] దేశాల్లోని గుత్త పెట్టుబడిదార్లు ఆ దేశాల్లోకి ఎగబడిపోతున్నారని ఐ. రా. స. కు చెందిన వలస నిర్మూలన కమిటీ తన నివేదికలో వెల్లడించింది.

గతసంవత్సరం నాంబియా దక్షిణరోడీషియాలలో విదేశీ గుత్తపెట్టుబడిదార్ల వ్యాపార కార్యకలాపాలను సమీక్షించిన అనంతరం కమిటీ తన నివేదికను రూపొందించింది ఈ నివేదికను త్వరలో ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ పరిశీలనకు అందచేయనున్నారు

దక్షిణాఫ్రికా దేశాల్లో 90 శాతం ప్రజలు నిరక్షరాస్యులని అక్కడి ముక్తి ఉద్యమాలను అతి క్రూరంగా దారుణంగా అణచివేస్తున్నారని నివేదికలో తెలిపారు

గుత్త పెట్టుబడిదార్ల కార్యకలాపాల కారణంగానే ఆ ప్రాంతాల్లో వలసపాలన పట్ల వివక్ష నిర్మూలన కష్టతరమౌతున్నదన్నారు.

మంత్రివర్గ సుస్థిరతకు ప్రమాదంలేదు

శ్రీమతి శతపథి వెల్లడి

న్యూఢిల్లీ, మే 29

ఒరిస్సా మంత్రివర్గం సుస్థిరతకు ఎలాంటి ప్రమాదం ఏర్పడలేదని ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి నేడిక్కడ తెలియజేశారు. మంత్రివర్గం పూర్తికాలం పనిచేస్తుందనటంలో తనకెలాంటి సందేహం లేదని చెప్పారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా తెలియజేశారు. మంత్రివర్గం నుండి శ్రీ బంకా బిహారీదాస్‌ను తొలగించినందువలన మంత్రివర్గ సుస్థిరతకు ప్రమాదం ఏర్పడినట్లు వచ్చిన వార్తలపట్ల ఆమె ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

మంత్రివర్గ సుస్థిరతను గురించి ప్రశ్నించేందుకు ఎలాంటి ప్రాతిపదిక లేదని అన్నారు

రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికల ప్రశ్నే లేదని అన్నారు.

లెజిస్లేచర్లో గందరగోళాన్ని సృష్టించటానికి ఇలాంటి పుకార్లను వ్యాపింప చేస్తున్నారని అన్నారు

గత రాత్రి ఆమె ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

మంత్రివర్గ విస్తరణపై వచ్చిన వార్తను గురించి ప్రశ్నించగా సమాధానం ఇవ్వటానికి ఆమె తిరస్కరించారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులపై ప్రధానితో చర్చించానని విశేషంగా ఇతర విషయాల గురించి చర్చించలేదని అన్నారు.

శ్రీ దాసు ఆరోపణలు

భువనేశ్వర్ మే 28

పార్టీలోను, ప్రభుత్వంలోను భేదించిన సమస్యలను గందరగోళ పరచేందుకు కరువు సహాయ కార్యక్రమాలలోకి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి రాజీనామాను కోరుతున్నారని మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ బంకా బిహారీదాసు నేడు ఆరోపించారు.

గత శనివారం మంత్రివర్గం నుండి తొలగింపబడిన శ్రీ దాసు పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కరువు సహాయ కార్యక్రమాల్లో అకస్మాత్తుగా లోపాలు ఎలా కనిపించాయో, అందుకు తానెలా బాధ్యుడినో అర్థంకావటంలేదన్నారు.

సహాయ కార్యక్రమాల నిర్వహణలో తీవ్రమైన లోపాలున్నాయని, అందుకు పైనుండి ఆదేశాలు లేకపోవటమే కారణమని [illegible] శ్రీమతి నందినీ శతపథి [illegible]

కాంగ్రెస్, ప్రభుత్వ సమైక్యతా దృష్ట్యా విభేదాలకు దారితీసిన సమస్యలకే కేంద్రీకృతమయి తాము వుండగా ముఖ్యమంత్రి [illegible] దిగటం [illegible] కరమని చెప్పారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెసులో పనిచేయటంపైనా, ప్రభుత్వంను ఉమ్మడిగా కలసి పనిచేయటం పైనా పార్టీ సభ్యులు మొత్తంమీద తన అభిప్రాయంతోనే ఏకీభవిస్తున్నారని చెప్పారు.

కాంగ్రెసు నాయకులు శ్రీ యస్. యన్. ద్వివేది ప్రకటనను ఖండిస్తూ తనపట్ల పూర్తి విశ్వాసం ప్రకటించే ప్రకటన చేయవలసిందిగా తొలగింపుకు ముందు శ్రీమతి శతపథి కోరారని, అయితే, దాని తాను నిరాకరించానని చెప్పారు. మంత్రివర్గంలోని ఇతర సభ్యులెవరిని అటువంటి ప్రకటన చేయాలని కోరటం జరగలేదన్నారు.

తన నివాసంవద్ద యం. యల్. ఏ. ల క్వార్టర్సు వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మఫ్టీ దుస్తులలో పోలీసులున్నారని, పగలు క్వార్టర్సు వద్ద తిరుగుతున్నారని, కొన్నిసార్లు క్వార్టర్సులోకి ప్రవేశిస్తున్నారని ఆయన ఆరోపించారు.

దాసు అనుయాయుల ప్రతిఘటన

శ్రీ బిహారీదాసు అనుయాయులైన శాసన సభ్యులు మల్లిక్, మరో కాంగ్రెసు నాయకులు శ్రీ గోవిందతివారీలు ఒక ప్రకటన చేస్తూ దాసు తొలగింపును ఖండిస్తూ అధిష్ఠాన వర్గం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాలిదీవిలో ఫక్రుద్దీన్

దెన్‌పాసార్ (ఇండోనేషియా), మే 29

ఇండోనేషియా టూరిస్టు దీవి బాలిలో చిత్రకళా ప్రదర్శనను భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ఆయన బృందం నేడు తిలకించారు.

దీవిలో పర్యటన సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలను ఆయన చూశారు. రేపు ఆయన జకార్తా వెళ్ళి అధ్యక్షుడు సుహార్తోకు [illegible]

మద్రాసు, విశాఖలకు జూన్ 1 నుండి క్విక్ మెయిల్ సర్వీస్

హైదరాబాద్ మే 29

ఢిల్లీ బొంబాయిలకు త్వరితంగా లేఖలు అందించే వస్తుత "క్విక్ మెయిల్ సర్వీసు" సౌకర్యం జూన్ 1 నుండి మద్రాసు విశాఖలకు విస్తరింపచేయనున్నట్లు పోస్టుమాస్టర్ జనరల్ హైదరాబాద్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

కాపీ కొట్టనివ్వనందుకు పరీక్షల బహిష్కారం

శ్రీ నారాయణ విచారం

హైదరాబాద్ మే 31

ఉపాధ్యాయ [illegible] కాపీ కొట్టనివ్వనందుకు [illegible] విద్యార్థులు పరీక్షలను బహిష్కరించడం [illegible] రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ [illegible] శ్రీ [illegible] నారాయణ [illegible] విచారం వ్యక్తం చేశారు

[illegible]

శ్రీ ప్రభాకర్ ప్రకటన

[illegible] ఉస్మానియా యూనివర్సిటీ [illegible] స్టూడెంట్స్ యూనియన్ [illegible] శ్రీ పి. ప్రభాకర్ ఒక ప్రకటనలో [illegible]

సీట్ల పంపిణీపై కేరళ ప్రతిపక్షాల చర్చలు ప్రారంభం

కోజికోడ్, మే 29

సెప్టెంబరులో జరిగే ఎన్నికలకు [illegible] కార్యక్రమం రూపొందించి, సీట్ల పంపిణీ చేసే దిశలో [illegible] ప్రారంభమయింది.

సమావేశానికి మార్క్సిస్టు నాయకులు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, కేరళ కాంగ్రెస్ [illegible] శ్రీ కె. ఎం. జార్జి [illegible] శ్రీ ఎం. [illegible] హాజరయ్యారు.

మంత్రి మునిస్వామి [illegible]

కర్నూలు, మే 29

రాష్ట్ర [illegible] మంత్రి శ్రీ డి. మునిస్వామి, [illegible] బీడీ కార్మికుల [illegible]

[illegible]

[illegible] మార్కెటుమార్పు

రాష్ట్ర ఫ్రూట్, వెజిటబుల్ సంఘ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మే 29

[illegible]

బర్మా, పి. ఆర్. జి. ల [illegible] ఎంబసీలు

రంగూన్, మే 30

బర్మా, దక్షిణ వియత్నాం [illegible] రాయబార కార్యాలయాలు [illegible] ఏర్పాటు [illegible]

బర్మా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయం తెలిపింది.

[illegible]

మే 29

[illegible]

నోటీసు

1962 ఆంధ్ర ప్రదేశ్ [illegible] కంపెనీల చట్టం క్రింద 1956 భారత కంపెనీల చట్టం 23 వ సెక్షన్ ప్రకారము [illegible]

[illegible]

అంతర్జాతీయ
మహిళాసంవత్సరం

మహిళలకు 500 బోధనా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

— పంజాబ్ స్త్రీ సభ

చండీఘర్, మే 28

అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మహిళల నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 500 గా విద్యాబోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలని భారత మహిళా సమాఖ్యకు అనుబంధించబడిన పంజాబ్ స్త్రీ సభ నిర్ణయించింది మే 17 న చండీఘర్‌లో జరిగిన రాష్ట్ర స్త్రీసభ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది

జూన్ 1 నుండి 5 వరకు విద్యా మంత్రిత్వశాఖ ఏర్పాటుచేస్తున్న ఉపాధ్యాయ శిక్షణా శిబిరానికి 25 మందిని పంపించాలని కార్యవర్గం నిర్ణయించింది.

పంజాబ్ స్త్రీ సభ ప్రధాన కార్యదర్శి శ్రీమతి విమలా డాంగ్, అంతర్జాతీయ మహిళా సంవత్సర కార్యక్రమంలో స్త్రీ నిర్వహించిన కార్యకలాపాలపై నివేదిక సమర్పించారు నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించబడింది. శీలావతి, హాకిమ్‌దేవి, మొహిందర్ సంధు, వీర్ కౌర్, ఇహిమీంట్, సుశీలా వెదానే, రామిందర్ కౌర్, మొహిందర్ సిధాన, జోగిందర్ దివాన్, గోవిందరాణి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రసూతి సౌకర్యాలు చట్టబద్ధం చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ శ్రామిక మహిళల బిడ్డలకు నర్సరీలు, బాల విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది, ధరల పెరుగుదలపట్ల ఆందోళన ప్రకటించింది, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన భూఆక్రమణ ఉద్యమాన్ని బలపరుస్తూ తీర్మానించింది. ఆల్ ఇండియా శాంతి, సంఘీభావ సంస్థ, ఇస్కస్‌లు ఫాసిజానికి వ్యతిరేకంగా నిర్వహించనున్న ఉద్యమంలో పాల్గొనాలని నిర్ణయించింది. మహాసభ నాటికి 30 వేల సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించింది,

పంచాయితీలలో మహిళల ప్రాతినిధ్యం హెచ్చింపు

పంచాయితీలలో మహిళలకు అధికంగా ప్రాతినిధ్యం ఇవ్వాలన్న అంతర్జాతీయ మహిళా సంవత్సరాలకు ఉత్సవాల రాష్ట్ర కమిటీ చేసిన డిమాండ్‌ను పంజాబ్ ప్రభుత్వము అంగీకరించింది. ప్రతి పంచాయితీలోనూ యిద్దరు మహిళలకు స్థానం ఇవ్వాలని, మరొకరిని అధికారులు నియమించాలి అని కోరారు.

సమాన పనికి సమాన వేతనం, మహిళలకు మరిన్ని విద్యా సౌకర్యాలు కల్పించాలని పై కమిటీ డిమాండ్ చేసింది

రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలలోనూ మహిళా ఉపాధ్యాయులకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

మేఘాలయలోని కొండ ప్రాంతాల మహిళల ఐక్య కార్యక్రమం

షిల్లాంగ్, మే 28

అంతర్జాతీయ మహిళా సంవత్సరం పాటించేందుకై ఖాసీ, జయంతియా కొండ ప్రాంతాలకు చెందిన మహిళా ప్రతినిధులు ఈ నెల 13 న యిక్కడ సమావేశమై కార్యక్రమాన్ని రూపొందించుకున్నారు.

ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేయబడిన భారత మహిళా సమాఖ్య శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లింగ్వా అధ్యక్షతన యీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఈ ప్రాంతంలోని అనేక యితర సంఘాలు కూడా తమ మహిళా ప్రతినిధులను పంపాయి

షిల్లాంగ్‌లో నవంబరులో రాష్ట్ర స్థాయిలో కొండ ప్రాంతాల మహిళా మహాసభ జరపాలని, కనీసం 1000 మందిని సభ్యులుగా చేర్చాలని యీ సమావేశం నిర్ణయించింది. కొండ ప్రాంతాల మహిళల చేతిపనుల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది

ఈ ప్రాంతంలోని అధిక గ్రామాలలో నీటికొరత, అసంతృప్తికరంగా వున్న వైద్య సదుపాయాలపట్ల యీ సమావేశం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. అనేక గ్రామాలలో మంచినీటి సరఫరా ఏర్పాట్లుగాని, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలుగాని మృగ్యమైనాయి.

గ్రామీణ మహిళలకు నర్సుల శిక్షణ ప్రారంభించాలని, క్షయ, కుష్ఠు వ్యాధుల చికిత్సకై తగిన సౌకర్యాలతో కూడిన ఆస్పత్రులు ఎక్కువగా తెరవాలని, అన్ని చోట్లా, ప్రత్యేకించి సరిహద్దు ప్రాంతంలో పట్టభద్రులైన డాక్టర్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలని యీ సమావేశం డిమాండు చేసింది

(పి. ఎస్ ఎస్.)

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల పెంపు

రాంచి, మే 29

రానున్న సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరుగుతుందని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టి. స్వామినాథన్ తెలియచేశారు.

నిన్న ఇక్కడ మహిళా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభ స్థానాల సంఖ్య అదనంగా 15, అసెంబ్లీ స్థానాల సంఖ్య అదనంగా 100 పెరగగలవని అన్నారు. ఈ విషయానికి సంబంధించి జూన్ నెలాఖరుకు నోటిఫికేషన్ జారీచేస్తామని అన్నారు.

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లేదా మార్చిలోగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని తాను భావిస్తున్నానని చెప్పారు.

బీహార్ అసెంబ్లీలో ఖాళీగా వున్న 40 స్థానాలకు వీలయినంత త్వరలో ఎన్నికలు జరుపుతామని అన్నారు.

రక్షణ ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె

న్యూఢిల్లీ, మే 29

కేంద్రప్రభుత్వోద్యోగులకు 5 ఇన్‌స్టాల్‌మెంట్ల కరువుభత్యం బకాయి ఇంకా చెల్లించకపోవడానికి నిరసనగా దేశమంతటా వున్న రక్షణ ఉద్యోగులు ఒకరోజు సమ్మె చేయనున్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘంతో చర్చించిన అనంతరం సమ్మె తేదీ నిర్ణయిస్తారని శ్రీ ఎస్. ఎమ్ బెనర్జీ అధ్యక్షతన మే 27,28 తేదీల్లో ఇక్కడ సమావేశమైన అఖిలభారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గం తెలిపింది. దేశవ్యాపిత సమ్మె ఆందోళనలకు కార్యవర్గం పిలుపు ఇచ్చింది,

రక్షణమంత్రి నివాసగృహం ముందు 'ధర్నా' జరిపేందుకు, సమ్మె వంటి నిర్వహించేందుకు ఆందోళన కార్యక్రమాన్ని సమావేశం రూపొందించింది.

దేవాలయాల పునర్నిర్మాణం

కమిషనర్ ప్రకటన

హైదరాబాదు, మే 28

హిందూమత, ధర్మాదాయశాఖ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల పునర్నిర్మాణం చేబట్టింది. గత మూడు నెలలలోను 300 దేవాలయాలను పునర్నిర్మించింది.

ముఖ్యమంత్రి అధ్యక్షతనవున్న కామన్ గుడ్ ఫండు కమిటీ దేవాలయాల పునర్నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని భరిస్తోందని దేవాదాయ శాఖ కమిషనరు శ్రీ కె పురుషోత్తమనాయుడు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో సమాధానం చెప్పారు. ప్రతి సంవత్సరం రు. 8 లక్షల నిధి సమకూరుతుందని, అదికాక, ప్రతి పెద్ద దేవాలయం, దేవాలయాల పునర్నిర్మాణానికి కొంతనిధి సహాయంగా యిస్తాయని అన్నారు.

అన్ని దేవాలయాల ఆదాయాల అభివృద్ధి అయ్యేందుకు తాము కృషి చేస్తున్నామని అన్నారు. దేవాలయాల భూకౌల్దారులు గడచిన రెండు మూడు శిస్తాలు మాత్రమే యిస్తుండగా యిప్పుడు కనీసం 8, లేక 10 శిస్తాలు యివ్వవలసిందిగాను రెండవ పంట పండితే వాటికి శిస్తాలు ఎక్కువ యివ్వవలసిందిగాను, చెరకు భూములకు ఎకరానికి రు. 250/- లు అదనంగా యివ్వవలసిందిగాను వత్తిడి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

హెచ్చించిన విధంగా శిస్తులు ఇవ్వకపోతే మార్కెటు రేటు ప్రకారం భూములు అమ్మివేస్తామని, లేకపోతే బహిరంగ వేలం ద్వారా భూములు అమ్మివేస్తామని చెప్పారు

భూముల అమ్మకంపై వచ్చిన డబ్బు, ఆయా దేవాలయాల్లో పూజాదికాల నిర్వహణకు, దేవాలయాల పునర్నిర్మాణానికి వినియోగించేందుకు వీలుగా బ్యాంకులలో ఆయా ప్రత్యేక దేవాలయాల పేర అక్కౌంట్లలో ఆ డబ్బు డిపాజిట్ చేస్తామని చెప్పారు

శ్రీ వేణుగోపాలరావు అకాల మృతి

తలవల్లి, మే 29

దివితాలూకా కసానపాలెం గ్రామస్తుడు కమ్యూనిస్టుపార్టీ శ్రేయోభిలాషి, అభ్యుదయ వాది శ్రీ అమిరినేని ఉమామహేశ్వర వెంకట వేణుగోపాలరావు 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే మదనపల్లి శానిటోరియంలో యీ నెల 26 వ మృతి చెందాడు

వీరు దివి తాలూకా కమ్యూనిస్టు సమితి భవన నిర్మాణానికి విరాళం ఇచ్చారు.

ఆయన మృతికి దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సంతాపం ప్రకటిస్తూ వారి తండ్రి శ్రీ కడియాల వెంకటప్పయ్య, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

రిక్షాలకు పోలీసు లైసెన్సు రద్దుకు డిమాండ్

శ్రీ సూర్యారావు ప్రకటన

రాజమండ్రి, మే 21

రిక్షాలకు పోలీసు లైసెన్సు రద్దు చేయాలని రాష్ట్ర సైకిల్ రిక్షా త్రివీల్స్ పవర్కర, యూనియన్ కన్వీనర్ శ్రీ అంబిక సూర్యారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆయన ప్రకటనలో ఇలా వుంది,

ప్రభుత్వం బలహీనవర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపరచటానికి చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేస్తూనే వుంది. కాని, విస్పష్టమైన ఆచరణ రూపంలో చర్యలు గైకొనటంలో వెనుకాడుతూంది, హెచ్.పి.కేరేజ్ ఆక్టు ప్రకారం రిక్షాలకు పోలీసు ఇచ్చు లైసెన్సులు రద్దుపర్చి లైసెన్సులేని బండ్లు నడుపుకొనుటకు అవకాశం కలిగిస్తే అనేకులు స్వంత రిక్షాలు కొనుక్కొని అద్దెకారులనుండి బయట పడటానికి అవకాశమున్నది. పోలీసు లైసెన్సు అమలులో యున్నందున లైసెన్సుకు విలువ పెరిగి దళారి వ్యాపారం కూడా కొనసాగుతూంది.

1961 నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తొక్కుడు బండ్లవారికి లైసెన్సులు ఇస్తామని వాగ్దానం చేశారు ఆ వాగ్దానం అమలు జరగాలంటే హెచ్.పి.కేరేజ్ ఆక్టు సవరించబడాలి.

1974 వ సంవత్సరం మార్చి నెలలో అప్పటి రిక్షాల సంఖ్యను నూటికి ఇరవై పెంచుతూ తెచ్చిన బిల్లు శాసనం అమలు జరపాలి. బిల్లులో తెలియజేయబడ్డ ప్రకారమే రిక్షాలకు లైసెన్సులు మంజూరు చేయాలి

ఈ విషయాలు అమలు జరుపటంలో ఏ మాత్రమూ జాప్యం చేసినా పరిస్థితుల ఉద్యమానికి కార్మికులు పోరాటాలకు దిగడం తప్ప వేరు మార్గంలేదు.

జె.పి. ఉద్యమాన్ని ప్రతిఘటించండి

రాజమండ్రి యూత్ కాంగ్రెస్ విజ్ఞప్తి

రాజమండ్రి, మే 20

రాష్ట్రంలో జె. పి తరహా ఉద్యమాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని రాజమండ్రి పట్టణ యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది యువజన కాంగ్రెస్ సమావేశం ఈనెల 11 న శ్రీ పెంటర్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమైంది

రాష్ట్రంలోని భూస్వాములు, స్వార్థపర వర్గాలు, శ్రీ జయప్రకాశ్ నారాయణను అడ్డం పెట్టుకొని రాష్ట్ర పురోగతిని దెబ్బ తీయటానికి ప్రయత్నిస్తున్నారని ఆ సమావేశం తీర్మానించింది.

జె పి ఉద్యమాన్ని బలపరుస్తున్న వారందరిని కాంగ్రెసునుండి తొలగించాలని ఎ ఐ. సి. సి. కి, పి. సి సి కి విజ్ఞప్తి చేసింది. నీటిపంపు వేయుటకొరకు రు. 400 లు డిపాజిట్ చేయాలన్న మునిసిపాలిటీ నిర్ణయాన్ని విమర్శిస్తూ ఈ నిబంధనను తొలగించాలని కోరింది. రాజమండ్రిలో గవర్నమెంట్ జోనల్ సైన్సు ఏర్పాటు చేయాలని కోరింది,

సమావేశంలో శ్రీయుతులు వీరరాఘవ రావు, ఎం. ఎస్. చారి, కె తాతారావు, కె నరసింహారావు టి. రాజ్‌పాల్, వెంకటేశ్వరరావు, మల్హారరావు ప్రభృతులు ప్రసంగించారు.

లైసెన్సుల దుర్వినియోగానికి 51 మందిపై కేసులు

కేంద్ర నేర పరిశోధకశాఖచే

న్యూఢిల్లీ, మే 29

ఎగుమతి, దిగుమతి లైసెన్సుల వినియోగంలో తప్పుడు పద్ధతుల అవలంబిస్తున్నట్లు కేంద్ర పరిశోధన శాఖ కనుగొని, గత సంవత్సరంలో 51 మందిపైన కేసులు రిజిష్టరు చేసింది.

సుమారు రు. 11 కోట్ల విలువచేసే 204 లైసెన్సులను 64 కంపెనీలు తప్పుడు పద్ధతులలో ఉపయోగించుకున్నట్లు సి బి ఐ ప్రతినిధి తెలియజేశారు.

వాస్తవ వినిమయదారుల విభాగం క్రింద వారు లైసెన్సులు పొందారు.

వాస్తవాలను తప్పుగా చిత్రించి, దొంగ పత్రాలు సమర్పించి 14 కంపెనీలు రు. 1 02 కోట్ల విలువచేసే 49 లైసెన్సులు సంపాదించుకున్నాయని ఆ ప్రతినిధి చెప్పారు.

1973 లో 64 కంపెనీలు సుమారు రు. 3 కోట్ల విలువచేసే 206 లైసెన్సులను తప్పుడు పద్ధతులలో వినియోగించుకున్నట్లు సి. బి ఐ దర్యాప్తులో బయటపడింది

బొంబాయిలోని ఒక కంపెనీ భాగస్వాము మేనేజరు, వాస్తవ వినియోగదారుల లైసెన్సులోని నిబంధనలను ఉల్లంఘించి, సుమారు రు. 3,8 లక్షల విలువ చేసే లైసెన్సును తప్పుడు పద్ధతులలో వినియోగించుకున్నట్లు బయటపడింది వారిద్దరిని అరెస్టుచేసి, ఒక్కొక్కరికి రెండు సంవత్సరాలు కఠినశిక్ష విధించడం జరిగింది

బొంబాయిలోని పేపరు పాదరక్షల కంపెనీ భాగస్వామి, దిగుమతి చేసుకున్న గేకింగ్ పేపరు తప్పుడు పద్ధతులలో ఉపయోగించుకున్నందుకు అతడికి రు. 7500 జరిమానా, ఒక రోజు ఖైదు విధింపబడింది.

దిగుమతి లైసెన్సు నిబంధనలకు విరుద్ధంగా దిగుమతి చేసుకున్న ఎలక్ట్రానిక్స్ టెస్ట్ సామగ్రిని దుర్వినియోగం చేసినందుకు ఇంజనీరింగ్ అండ్ మెటల్ కంపెనీకి చెందిన యిద్దరు సోదరులకు ఒక్కొక్కరికి 25,000 రూపాయల జరిమానా విధింపబడింది

మరొక కేసులో బొంబాయిలోని ఒక దొంగ కంపెనీ ప్రొప్రైటరుగా నటించి, మోసపు ఎగుమతి పత్రాలు యిచ్చి, బ్యాంకులవద్ద నుండి సుమారు రు 38 వేలు కాజేసినందుకు 3 సంవత్సరాల కఠినశిక్ష రు. 50 వేల జరిమానా విధించబడింది

మద్రాసులోని ఒక కంపెనీ పాలిస్టరు దారం ఉత్పత్తికి మోసపు పద్ధతులలో రు. 1.04 కోట్ల విలువచేసే రసాయనిక వస్తువులు సంపాదించినందుకు సి. బి ఐ. కేసు పెట్టింది.

వారు ఆ రసాయనాలను రసాయనాల నిబంధనలకు ఉత్తర్వులకు విరుద్ధంగా పాలిస్టరు చిప్స్ ఉత్పత్తికి వినియోగించేందుకు వీలుగా ఇతరులకు అమ్మివేశారు.

ఇనుము, ఉక్కు కంట్రోలు ఉత్తర్వుకు విరుద్ధంగా సుమారు రు. 12 లక్షల విలువ చేసే ఉక్కు సరుకులను అమ్మివేసినందుకు, కలకత్తా కంపెనీకి చెందిన యిద్దరు భాగస్వాములకు శిక్ష విధింపబడింది

వరంగల్ పట్టణంలో మంచినీటి కొరత

వరంగల్, మే 25

వరంగల్‌లో మంచినీటి కొరతను నివారించాలని కోరుతూ జిల్లా బలహీన వర్గాల అభివృద్ధి మండలి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యాన శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్‌తో సహా జిల్లా పరిషత్ సభ్యులను ఈ నెల 19 న ఘెరావ్ చేశారు.

ఘెరావ్ కార్యక్రమానికి శ్రీ రామినేని ఈశ్వరయ్య నాయకత్వం వహించారు.

అంతకుముందు వరంగల్ మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గంగా గోదావరి మానేరు నదిని ఎటి జాప్యం లేకుండా ప్రారంభించాలని, ఈ ప్రాజెక్టు కవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కేటాయించాలని ప్రాజెక్టు పనిని రెండు సంవత్సరాలలో పూర్తిచేయాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ, జిల్లా పరిషత్ సభ్యులకు మెమొరాండం సమర్పించింది.

ఈ అంశంపై జిల్లా పరిషత్ సమావేశం సుదీర్ఘ చర్చ అనంతరం లోయర్ మానేరు ప్రాజెక్టు కాలువల, పైపు లైన్ల నిర్మాణమును ఏకకాలములో చేపట్టాలని, మూడేళ్ళలో దీనిని పూర్తిచేయాలని. జూన్ ఒకటవ తేదీలోపుగా ప్రభుత్వం, ఎలాంటి చర్యలు తమ గొనకపోతే అవసరమైన చర్యలు తీసుకోవాలని పరిషత్ ఏకగ్రీవంగా తీర్మానించింది

దానిపై ముఖ్యమంత్రివద్దకు జిల్లా పరిషత్ తరఫున ఒక ప్రతినిధివర్గం ఈనెల 27 న రాయబారం వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నారు.

అఖిలపక్ష కమిటీ సమావేశం

ఈ నెల 21న అఖిలపక్ష కమిటీ సమావేశం శ్రీ సుందర్‌రాజ్ నాయుడు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో శ్రీ రామినేని ఈశ్వరయ్య, సి. యం. కాళిదాసు ప్రభృతులు ప్రసంగిస్తూ వరంగల్ నీటిసమస్యను పరిష్కరించేవరకు పోరాడాలని, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించవలసిన అవసరాన్ని వివరించారు.

వివిధ పక్షాలకు చెందిన 250 మంది సభ్యులతో లోయర్ మానేరు నీటి సాధన అఖిలపక్ష కార్యాచరణ సమితి పేరుతో ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశంలో కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకున్నారు.

కలిచేడు మైనింగ్ కేంద్రంలో మంచినీటి సమస్య

గూడూరు మే 27

మైకా మైన్స్ కార్మిక సంక్షేమ నిధి డైరెక్టర్‌ను ఈ నెల 22 వ రాష్ట్ర మైకా లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సి. మున్నయ్య కలుసుకొని కలిచేడు మైనింగ్ కేంద్రంలో మంచినీటి సమస్యపై మెమోరాండం సమర్పించారు.

సంక్షేమ నిధివారు మైకా గనులమధ్య 28 బావులు త్రవ్వించారని, అందులో నీళ్ళు ఎండిపోయినవని తెలిపారు

దేశపూడి నదినుండి పంపింగ్ స్కీము ఏర్పాటుచేసి శాశ్వత నీటి సరఫరా పథకాన్ని అమలు జరిపించాల్సిందిగా ఆయన కోరారు.

ప్రస్తుతానికి సిన్నెరు బావుల నుండి నీరు సరఫరా చేస్తామని శాశ్వత పథకం గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని డైరెక్టరు హామీ ఇచ్చారు.

మండెపూడికి రక్షిత మంచినీటి పథకం

శ్రీమతి జయప్రద హామీ

మండెపూడి, మే 21

త్సాళ్ళూరు పంచాయతీ సమితిలోని మండెపూడి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం అమలు జరపటానికి సహాయం చేస్తానని కోస్తా జిల్లాల అభివృద్ధి మండలి అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద ఇటీవల హామీ ఇచ్చారు.

ఆమె ఈనెల 21 న మండెపూడి గ్రామానికి వచ్చిన సందర్భంగా సభ జరిగింది.

సభలో తనకు గ్రామతరఫున శ్రీ షేకు మస్తాన్‌సాహెబ్ సమర్పించిన మెమొరాండానికి సమాధానమిస్తూ ఆమె పై విధంగా హామీ యిచ్చారు

సభకు గుంటూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు

శ్రీయుతులు నూతలపాటి హనుమంతరావు అహూతులకు స్వాగతం చెప్పారు. భవనం వెంకామిరెడ్డి, సహాత రామయ్య, నల్లపనేని కోటేశ్వరరావు ప్రభృతులు వేదికనలంకరించారు.

మంగళగిరి రైల్వే స్టేషనులో మంచినీళ్ళ కొరత

మంగళగిరి, మే 26

మంగళగిరి రైల్వే స్టేషను చూడటానికి అందంగా అట్టహాసంగా కనిపించుకున్నదే కాని త్రాగటానికి మంచినీరు గాని, క్యాంటీను సౌకర్యం గాని లేక ప్రయాణీకులు చాలా బాధపడుతున్నారు

తాము వెళ్ళవలసిన రైలు కోసం ప్రయాణీకులు ప్రతి దినం గంటల తరబడి వేచి వుండవలసి వస్తున్నది. కారణం సర్కార్ ఎక్స్‌ప్రెస్, కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఈ రెండూ ఈ స్టేషనులో ఆగవు. ఈ బండ్లు వచ్చే సమయంలో పుష్ప ప్యాసింజరు బండ్లను అటు నంబూరు స్టేషనులోనో ఇటు కృష్ణాకెనాల్ స్టేషనులోనో ఆపి వుంచుతారు. అందువల్ల మండుటెండల్లో వడగాడ్పుల్లో త్రాగటానికి మంచినీరుకూడా లేక ప్రయాణీకులు బాధపడుతున్నారు.

అటవీశాఖ అధికార్ల దౌర్జన్యం

అదిలాబాద్, మే 26

అదిలాబాద్ జిల్లా యుంతి తాలూకా ఉట్నూర్‌లో సర్వేనెంబర్ 28 పోరంబోకు ప్రదేశ్య భూమిని కొన్ని కుటుంబాలు దాదాపు 15 ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిని వదిలి పెట్టాలని అటవీ శాఖాధికారులు ఇటీవల నోటీసు లిచ్చారు. వెంటనే సాగుదార్లు హైకోర్టుకు వెళ్ళి 'స్టే ఆర్డర్లు' తీసుకొని వచ్చారు.

ఈ సందర్భంలో ఈ నెల 19 న తేదీ మధ్యాహ్నము సమయమున గౌ డి. యస్ వో అటవీశాఖాధికారులు రిజర్వు పోలీసు సహాయముతో బంజారాలపై దాడిచేసి వారి గుడిసెలను పీకివేసి వారి బండ్లను ఎద్దులను మరియు వారి గుడిసెలపైగల సమస్త రేకులను తీసుకుపోయినారు. గుడిసెలలో వున్న ఆడవాళ్ళను, పిల్లలను కూడా ఎవరి రక్షణా రహితముగా కొట్టారు. ఇద్దరి పరిస్థితి ప్రమాదకరముగా వున్నది. వారిని నార్నూర్ ఆస్పత్రిలో చేర్పించినారు,

ఈ జిల్లా అటవీ శాఖాధికారి హైకోర్టు ఇచ్చిన 'స్టే ఆర్డరును' సహితం లెక్కచేయక పోవడమేగాక కోర్టు ఆదేశాలకే ఒక సవాలుగా తయారు అయ్యారు.

గీత కార్మికుని మృతి

చెట్టుమీదనుంచి పడి

వర్ధన్నపేట, మే 25

వరంగల్ జిల్లా వర్ధన్నపేట తాలూకా దౌడుదేవ్నారం గ్రామనివాసి పి. ఉమగాం నర్సయ్య అనే గీత కార్మికుడు ఈనెల 5 వ తేదీన తాడిచెట్టు పై నుండి క్రిందపడి మరణించాడు.

వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం ఆయన మరణించాడు.

ఆయనకు ఒక కుమారుడు, ముసలివారైన తల్లి దండ్రీ వున్నారు. చెట్టుమీదనుంచి ప్రమాదవశాత్తూపడి మరణించే గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం అందచేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ టి. లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో కోరారు.

వడదెబ్బకు మహిళ మృతి

వర్ధన్నపేట, మే 25

వరంగల్ జిల్లా వర్ధన్నపేట తాలూకా కొంది బనముద్ గ్రామానికి చెందిన శీఘని కంఠం నర్సమ్మ ఇటీవల వడదెబ్బ మూలంగా మరణించింది 2మైళ్ళ దూరంలో కోనేటికుంటకు కూలికి ఆకుల కోయుటకుపోయి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

షాపుగుమాస్తాల వార్షిక సభ

నిజామాబాద్‌లో

నిజామాబాద్, మే 28

ఈనెల 21 వ తేదీన నిజామాబాద్ షాపు గుమాస్తాల ఆరవ వార్షిక సమావేశం జరిగింది

ప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వాసుదేవ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పట్టణ షాపు గుమాస్తాల సంఘం అధ్యక్షులు శ్రీ టి ఎల్లయ్య ప్రతినిధులకు స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్లయ్య వార్షిక నివేదిక ప్రవేశ పెట్టారు.

శ్రీయుతులు బి నర్సయ్య, ఎ కిషన్, వై. సత్తయ్య, వై. ఆనందం, బి. అంజయ్య, జనార్దన్, ధర్మాజీ, ఎస్ నర్సయ్య, ముఖ్యులు మాట్లాడారు.

వ్యవసాయ మార్కెటింగు కమిటీలో గుమాస్తాల సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలని, ఆం.ప్ర. ప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు యాక్టును సవరించాలని సమావేశం తీర్మానించింది.

వినిమయ సహకార స్టోర్సు

కరీంనగర్ జిల్లా వైద్యోద్యోగులకు

కరీంనగర్, మే 28

కరీంనగర్ జిల్లా వైద్యోద్యోగులకు ఇటీవల వినిమయ సహకార స్టోర్సు ఏర్పాటు చేశారు

కొత్తపల్లి వైద్యోద్యోగ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఖాజా మొహిద్దీన్ సహకార స్టోర్సు కార్యదర్శిగా, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంటు ఎక్స్‌అఫిషియో అధ్యక్షుడుగా, జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు

వరంగల్‌జిల్లా ఆస్పత్రిలోని ఒక గదిలో స్టోర్సు ఏర్పాటు చేశారు.

ఇప్పటికి 160 మంది సహకార స్టోర్సు సభ్యులుగా చేరారు.

శ్రీ కాళహస్తిలో నిందితులకు శిక్షలు

శ్రీకాళహస్తి, మే 28

శ్రీ కాళహస్తి సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్ ఇటీవల తమిళనాడుకు చెందిన ఇద్దరు నిందితులు తిరువంగడు, రాజగోపాల్‌లకు ఆరు మాసాల శిక్ష విధించారు

దొంగతనం ఆరోపణపై శిక్షలు విధించారు

గుంతకల్లువద్ద కొట్టాలలో జనరల్ బాడీ

గుంతకల్లు, మే 28

అనంతపురంజిల్లా గుంతకల్లు సమీపం లోని కొట్టాల గ్రామంలో ఈనెల 25 న గ్రామశాఖ జనరల్ బాడీ సమావేశం జరిగింది.

శ్రీ టి .ఎస్. రావు అధ్యక్షత వహించారు. జిల్లా యువజన సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ జె బి. సురేష్ మాట్లాడుతూ ఆ గ్రామంలో ఉద్యమ స్వరూపాన్ని వివరించి దానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

జూన్ 8 9 తేదీలలో రాజకీయ పాఠశాల నిర్వహించాలని, భూస్వాముల స్వాధీనంలోని భూములను ఆక్రమించుకొని పేదలకు ఇవ్వ కేటాయించాలని సమావేశంలో నిర్ణయించారు.

"గుడిసెల సంఘం" ఏర్పాటు

ఈ నెల 23 వ తేదీన గుంతకల్లు పట్టణంలోని మస్తాన్ పేటలో గుడిసెల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

సుమారు 30 ఏళ్ళ క్రితం వేసుకొన్న తమ గుడిసెలను ఖాళీచేయాలని కొంత మంది ధనవంతులు బెదిరిస్తున్న దృష్ట్యా ఆ పేటలోని గుడిసెల వాసులు సమైక్యంగా పోరాడటానికి సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

పట్టణ యువజన సమాఖ్య సహకారంతో శ్రీ జె. బి. సురేష్ అధ్యక్షుడుగా, లక్ష్మీపతి ఉపాధ్యక్షుడుగా, అంజయ్య కార్యదర్శిగా, ఆర్. లక్ష్మయ్య సహాయ కార్యదర్శిగా గుడిసెల సంఘం ఏర్పాటైంది. సంఘంలో మరో 8 మంది సభ్యులున్నారు. సుమారు నూరు గుడిసెలకు పట్టాలు సాధించడానికి సంఘం కృత నిశ్చయం తీసుకుంది

బుసాపురంలో పార్టీ మహాసభ

బుసాపురం, మే 24

ఈ నెల 19 వ తేదీ సాయంకాలం 5 గంటలకు ఘుసగు తాలూకా బుసాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పాటు నిమిత్తం పార్టీ సభ్యులు, రైతు సంఘ సభ్యులు, యువజన సమాఖ్య సభ్యులతో తాలూకా కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు కొండ కృష్ణారెడ్డి, మూర్లగడ్డ వెంకటశేషయ్య ఆధ్వర్యాన 60 మంది ఉత్సాహంతో ఊరేగింపు జరిపారు తమ ఎర్రజెండాలతో కృష్ణారెడ్డి జెండా ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో కృష్ణా రెడ్డి మూర్లగడ్డ వెంకటశేషయ్య (కమ్యూనిస్టుపార్టీ) కార్యక్రమం గురించి ప్రసంగం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-విద్యాశాఖ

నోటిఫికేషన్

1975 జూలై లో యీ కాలేజీలో ప్రారంభం కానున్న తెలుగు పండిట్ శిక్షణా కోర్సులో చేరుటకు అర్హులైన అభ్యర్థుల నుండి నిర్ణీత ఫారంలో దరఖాస్తులు కోర బడుతున్నవి. శిక్షణా కాలం 10 నెలలు. దరఖాస్తుదారులకు తెలుగులో యీ క్రింది వానిలో యే ఒక్క డిగ్రీకాని, ఓరియంటల్ టైటిల్ కాని ఉండాలి.

1. భాషా ప్రవీణ (ఆంధ్రా యూనివర్సిటీ)
2. విద్వాన్ 2 (ఎ) (శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ)
3. బి ఓ. ఎల్. (ఉస్మానియా యూనివర్సిటీ)
4. అప్షనల్ తెలుగుతో బి. ఏ.

దరఖాస్తు ఫారంను పూర్తి వివరాలతో పొందుపరచి, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ వరంగల్‌కు డి. 20.6.1975 లోగా చేరేలా పంపాలి ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారం ప్రిన్సిపాల్, గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, వరంగల్ పేరిట తీసిన పైకపు చలానా జతపరచి ప్రిన్సిపాలుకు ప్రార్థనాపూర్వక అభ్యర్థనను పంపి నిర్ణీత దరఖాస్తుఫారం పొందవచ్చు (ప్రెసర్వుడు, సర్వీసులో ఉన్నవారికి మినహాయింపు ఒకటే)

"077 ఎడ్యుకేషన్-ఇ. యూనివర్సిటీ అండ్ అదర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (బి) అదర్ రసీట్స్ టు వర్డ్స్ ది కాస్ట్ ఆఫ్ అప్లికేషన్ ఫారం ఎస్. టి ఎ. ట్రైనింగ్ కోర్స్ - గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్-వరంగల్.

దరఖాస్తుతోపాటు 0.40 పైసల స్టాంపులు కలిగి స్వంత చిరునామా కలిగిన 16x27.5 సెం. మీ సైజు కవరు పంపాలి పని రోజులలో వ్యక్తిగతంగా ఒక రూపాయి చెల్లించి ప్రిన్సిపాల్ గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ నుండి దరఖాస్తు ఫారాలు పొందవచ్చును. భారత అధ్యక్షుని ఉత్తరువు మేరకు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్ ఆర్డర్ 1974 క్రింద 85% సీట్లు స్థానిక అభ్యర్థులకు కేటాయించబడతాయి.)

గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, వరంగల్‌కు స్థానిక ప్రాంతంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, హైదరాబాద్ (జంట నగరాలతోపాటు) కరీంనగర్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, వరంగల్ (ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతం) గుర్తించబడినవి.

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయ అభ్యర్థులు తమ హెడ్‌మాస్టర్ల ద్వారా 20.6.75 తేదీలోగా దరఖాస్తులు చేరేలా పంపాలి. ప్రెసర్వుపై నిర్ణీత తేదీలోపల ప్రిన్సిపాల్‌కు చేరేలా పంపాలి

అసంపూర్తి దరఖాస్తులు, అవసరమైన డాక్యుమెంటు లేని దరఖాస్తులు పూర్తిగా తిరస్కరించబడతాయి. గడువు తరువాత చేరిన దరఖాస్తులు పరిశీలించబడవు

ఎస్. జి బి టి. లో వుండి శిక్షణార్హులైవున్న అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అర్హులు కారు. సంస్కృతంలో ఓరియంటల్ టైటిల్ కాని, సంస్కృతంలో బి. ఓ. ఎల్. కలిగియున్న అభ్యర్థులు దరఖాస్తు చేయనవసరం లేదు.

గమనిక : (అ) నిబంధనల ప్రకారం సెలెక్షన్ జరుగుతుంది. (ఆ) ఎన్నిక ఫలితాలు కాలేజి నోటీసుబోర్డుపై పెట్టబడు. (ఇ) ఎన్నికలో వారి ఫలితం అభ్యర్థులు వారే తెలుసుకోవాలి

(సం.) ప్రిన్సిపాల్,
DIPR/636/75 గవర్నమెంట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, వరంగల్.

UPSC Advt. No. 22

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. Two Asstt Legal Advisers (Gr IV of the Central Legal Service), Law Min. (1 post pmt apptt on temp basis & the other temp likely to continue) (1 post resvd for SC)
Pay Rs 1200-50-1600. Age & EQ: A member of a State Judicial Service for a period of not less than 7 yrs, or has held a superior post in the Legal Deptt of a State for not less than 7 yrs, or is a Central Govt servant who has had exp in Legal Affairs for not less than 7 yrs, or is a qualified legal practitioner of not less than 30 & not more than 45 yrs of age (not more than 50 yrs for SC & ST)
2. One Asstt Legislative Counsel, Law Min. (Post pmt apptt on temp basis) (Resvd for SC)
Pay Rs 1200-50-1600. Age & EQ: A member of a State Judicial Service for a period of not less than 7 yrs. Or A person who has held a superior post in the Legal Deptt of a State for not less than 7 yrs Or A Central Govt servant who has had exp in Legal Affairs for not less than 7 yrs Or A qualified legal practitioner of not less than 30 & not more than 50 yrs of age
3. One Librarian/Documentation Offcr (Sr), Informn & Documentation Div, Deptt of Sc & Tech. (Post temp likely to continue).
Pay Rs 1100-50-1600. Age: 45 yrs. EQ: (i) II Cl Master's deg in any scientific subject (ii) Deg in Lib Sc. (iii) 4 yrs exp in respon capacity in a lib of standing.
4. One Asstt Dir (Tech), Regional Tech Dev Wing, Com Min. (Post temp likely to continue) (Resvd for ST, failing for SC & failing both unresvd).
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised) Age: 35 yrs. EQ: Deg in Chemical Engg or Master's deg in Chemistry. 3 yrs exp in respon capacity in the field of textiles dyes or lacquers & varnishes
5. Two Asstt Dirs (Tech), Regional Tech Dev Wing, Com Min. (Posts temp likely to continue) (Resvd for ST, failing for SC & failing both unresvd)
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age 35 yrs. EQ: Deg in Mech Engg followed by 3 yrs exp in design & fabrication of tools, dyes, implements & machinery
6. One Jr Aircraft Maintenance Engr, Dte of Agri Aviation, Agri & Irrig Min. (Post temp likely to continue indef) (Resvd for SC, to be unresvd if no SC available).
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 Age 35 yrs. EQ: Matric or eqv, Aircraft Maintenance Engr's Licence in categories 'A', 'C' & 'X' with endorsement pref on aircraft types operated by the Deptt of Agri or Fitter I of Indian Air Force provided the candidate qualifies for Aircraft Maintenance Engr's licences in categories 'A' & 'C' within 18 months of apptt.
7. One SSO-II, Textiles & Stores Res & Dev Estt, Kanpur, Def Min. (Post temp likely to continue indef).
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 Age Pref below 30 yrs. EQ. (i) II Cl Master's deg in Sc. (ii) Dip in the art of cutting & tailoring of gents garments from an Instt of repute Exp: 2 yrs exp in the field of designing/dev of fabricated clothing items in a reputed concern & shd be conversant with the different types of machines that are used in cutting & stitching of garments.
8. One Curator, Govt Museum & Art Gallery, Chandigarh, Chandigarh Admn. (Post temp likely to continue indef & be made pmt in due course).
Pay: Rs. 700-40-980/40-1100. Age: 40 yrs. EQ (i) II Cl Master's deg in Anthropology. (ii) Dip in Museology & 5 yrs exp in a Museum of standing or a comparable post. Or 7 yrs exp in a Museum of standing or a comparable Instn. (iii) Res exp with evidence of published res work. (iv) Field exp & pract trg in Anthropology.
9. One Workshop Supdt, Marine Workshop, River Navigation Deptt, Govt of Goa, Daman & Diu (Post temp likely to continue indef).
Pay Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age. 35 yrs. EQ (i) II Cl Engr's Cert of Competency (Steam & Motor) granted by the Min of Transport Or Deg in Naval Architecture/Mech Engg.
(ii) Some exp in a Marine Workshop in a respon capacity.
10. One J.S.O., Naval Physical & Oceanographic Lab, Naval Base, Cochin, Def Min. (Post temp likely to continue indef)
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Pref below 30 yrs. EQ: II Cl deg in Elecon Engg
11. One J.S O., Def Metallurgical Res Lab, Hyderabad, Def Min. (Post temp likely to continue indef).
Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age, Pref below 30 yrs. EQ. II Cl deg in Elect Engg with specialisation in Instrumentation/Elect machines & power systems/power elecon & control systems
12. One J.S.O., Naval Physical & Oceanographic Lab, Naval Base, Cochin, Def Min. (Post temp likely to continue indef)
Pay: Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Pref below 30 yrs EQ: II Cl deg in Elecon Engg Or II Cl Master's deg in Physics with Elecon as a special subject.
13. Two Dy Asstt Dirs, National Fire Service College, Nagpur, Home Min. (Posts pmt apptt on temp basis).
Pay Rs 650-30-740-35-880-EB-40-960 Age 40 yrs. Not relaxable for Govt servants. EQ (i) Matric. (ii) Graduate of the Instn of Fire Engrs, London or eqv (iii) 10 yrs exp in a full time Fire Brigade Service of which 4 yrs shd have been as Sub-Offcr or higher rank in the case of candidates who might have entered service direct in the Officers' cadre
14. One Analyst (Plng), Deptt of Plng, Delhi Admn, Delhi (Post temp likely to continue indef) (Resvd for ST).
Pay: Rs. 325-15-475-EB-20-575 (Pre-revised). Age. 35 yrs EQ. (i) Master's deg in Stat or Maths/Econ/Com (with Stat) Or Deg with Stat/Math/Econ as a subject & a recog post-grad dip in Stat awarded after 2 yrs trg in a recog Instn or eqv (ii) 2 yrs exp in collection, compilation, tabulation & analysis of stat data

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE: For item 9: 29.9.75; for other items: 30.6.75 (14.7.75 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

- ★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item and Advt No.
- ★ Age on 1 1.75 (age concession for displaced persons, SC, ST and Govt servants unless stated otherwise).
- ★ Qualifications relaxable at Commission's discretion
- ★ Higher initial pay may be given according to qualifications
- ★ Application Fee in Indian Postal Order for Rs 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

COMBINED DEFENCE SERVICES EXAMINATION, NOVEMBER 1975
TO BE HELD FROM 11TH NOVEMBER, 1975

Indian Military Academy and Naval Academy Courses—Candidates born after 1st July, 1954 and before 2nd July, 1957 only eligible Short Service Commission (Non-Technical) Course—Candidates born after 1st July, 1953 and before 2nd July, 1957 only eligible. Qualifications A degree or equivalent.

Details and forms obtainable from Secretary on payment of Rs 2 by MO or cash payment at UPSC counter Forms also obtainable free from Army and Naval Authorities.
Closing date. 28th July, 1975 (11th August, 1975 for candidates abroad).

davp 560 (7) / 75

అనంతగిరి కొండల్లో బాక్సైట్ నిధులు:

వెలికితీతకు రు. 40కోట్ల పథకం

హైదరాబాద్, మే 29

శ్రీకాకుళంజిల్లా అనంతగిరి కొండలలో బాక్సైట్ నిధులను రు. 40 కోట్ల ఖర్చుతో వెలికితీయడానికి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, గనుల కార్పొరేషన్ సంయుక్తంగా సిద్ధమయ్యాయి.

ఆ కొండలలో 4 కోట్ల టన్నుల బాక్సైట్ నిధులున్నాయని గనుల కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ జి వి. చౌదరి చెప్పారు. తర్వాత దశలో అల్యూమినియంను వెలికితీసి బాక్సైట్‌ను పూర్తిగా వినియోగించే ప్రతిపాదన ఉంది

రు. 40 కోట్ల పథకానికి ముందు నివేదిక తయారు చేయడం జరుగుతోందని కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ మూలకొండయ్య తెలిపారు ఈ పథకం పూర్తయేందుకు రు. 800 కోట్ల ఖర్చుతో ఏర్పరిచే అల్యూమినియం ఉత్పత్తి కేంద్రానికి విదేశీ సహకారం ఉండవచ్చునని సూచించారు

శ్రీకాకుళంజిల్లాలో ఇనుపముక్కల కర్మాగారం

శ్రీకాకుళంజిల్లాలో ఇనుపముక్కల కర్మాగారం ఏర్పరిచే ప్రతిపాదన ఉంది ఆ జిల్లాలో 10 కోట్ల టన్నుల లోగ్రేడ్ ముడి ఇనుము లభిస్తుంది దీనికికూడా నివేదిక కోరబడిందని శ్రీచౌదరి, శ్రీమూలకొండయ్య చెప్పారు.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో 5 కోట్ల టన్నుల సున్నపురాయి ఉంది దీనికి రు. 4 లక్షల ఖర్చుతో అన్వేషణ సాగించాలని కార్పొరేషన్ నిర్ణయించింది.

కడపజిల్లాలో బారైట్స్‌కోసం అన్వేషించే పథకం ఉంది దీనికి రు. 60 లక్షలు ఖర్చవుతుంది నూనె డ్రిల్లింగ్‌కు ఈ బారైట్స్ వినియోగపడతాయి గనుక పశ్చిమాసియా దేశాలలో దీనికి చాల డిమాండ్ ఉన్నదని వారన్నారు.

ఖమ్మం జిల్లా కొత్తగూడెంవద్ద మైలారంలో 10 లక్షల టన్నుల రాగిని వెలికితీయాలని కార్పొరేషన్ భావిస్తోంది. దీనికి రు. 1.56 కోట్లు ఖర్చవుతుంది రు 30 లక్షల ఆర్థిక సాయానికి ప్రభుత్వాన్ని కోరారు.

కడపజిల్లాలోని [illegible] లింగాల, వేముల, కర్నూలుజిల్లా [illegible]లలోని ఆస్బెస్టాస్‌ను వెలికితీసేందుకు జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ సాయం కోరడం జరుగుతోంది

1973-74లో కార్పొరేషన్‌కు రు. 2.5 లక్షల లాభం వచ్చింది గత ఏడాది ఈ లాభం రు 7 లక్షలైంది. 1972-73 సంవత్సరాంతానికి కార్పొరేషన్‌కు మొత్తం నష్టం రు 52 లక్షలుంది. అనేక పథకాలవల్ల రు. 50 కోట్ల లాభం రాగలదని ఆశిస్తున్నారు కార్పొరేషన్‌కు అదనపు పెట్టుబడిగా ప్రభుత్వం రు. 2 కోట్లు పెట్టుబడి పెట్టాలని మే 27న ఇక్కడ జరిగిన కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు సమావేశం నిర్ణయించింది

స్వచ్ఛంద సంస్థలకు సాంఘిక సంక్షేమ విభాగ కమిటీ

హైదరాబాద్, మే 29

రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాల విస్తరణకై సాంఘిక సంక్షేమ నిధిని ప్రభుత్వం ఏర్పరిచింది.

ప్రభుత్వ ధనం, ప్రజలు, దాతలు వివిధ సంస్థలిచ్చే విరాళాలు ఈ సంక్షేమ నిధిలో ఉంటాయి

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో ఉన్న స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సాహం, సాయం ఇవ్వడం ఈ చర్య లక్ష్యమని నేటి అధికార ప్రకటన పేర్కొంది. రాష్ట్ర స్థాయిలో ఈ నిధిని నిర్వహించే కమిటీ అధ్యక్షులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉంటారు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ ఈ కమిటీ ఎక్స్‌అఫిషియో సెక్రటరీగా ఉంటారు.

జిల్లాలలో స్వచ్ఛంద సంస్థలకు నిధులు కేటాయించే వివిధ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలను ప్రభుత్వం ఏర్పరిచింది ఈ కమిటీలకు ఆయా జిల్లాల కలెక్టర్లు అధ్యక్షులుగా, సాంఘిక సంక్షేమ అధికార్లు కార్యదర్శులుగా ఉంటారు

ప్రస్తుతం విద్యా, వైద్య, సాంఘిక సంక్షేమ శాఖలు ఈ నిధులను కేటాయిస్తున్నాయి వివిధ శాఖలలో కేటాయించవలసిన నిమిత్తం బడ్జెట్‌లో తెలిపిన మొత్తాన్ని సాంఘిక సంక్షేమ నిధికింద జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

దోర్జీ ఢిల్లీ పర్యటన

గాంగ్‌టక్ మే 29

సిక్కిం ముఖ్యమంత్రి కాజీలెండప్ దోర్జీ జూన్ 10 న ఢిల్లీ వెళ్ళి రెండురోజుల పాటు పర్యటించనున్నారు.

భారత్‌లో సిక్కిం 22 వ రాష్ట్రంఅయిన తర్వాత దోర్జీ భారత్ పర్యటన ఇదే ప్రథమం, ఢిల్లీలో ఆయన ప్రధాని శ్రీమతిగాంధీ ఇతర కేంద్ర నాయకులను కలుసుకుంటారు

1975-76కు రాష్ట్ర వార్షిక ప్రణాళికకు గత ఏడాది సిక్కిం [illegible] పంచవర్ష ప్రణాళికకు తుది రూపం ఇచ్చేందుకు ప్రణాళికా సంఘంతో చర్చించేందుకు ఆయన వస్తున్నారు

ఆర్థిక సమస్యలపై కటువైన నిర్ణయాలు

— టి. ఎ. పాయ్

బెంగుళూరు మే 29

దేశ ఆర్థిక సమస్యల నెదుర్కొనేందుకు "కటువైన నిర్ణయాలు" తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడిక్కడ అన్నారు

కర్ణాటక ఛాంబర్ ఆఫ్ కామర్స్ పారిశ్రామికవిభాగానికి ఆయన ప్రసంగిస్తూ ధరలు వేతన స్తంభన వంటివి ద్రవ్యోల్బణానికి శాశ్వత పరిష్కారాలు కానప్పటికి పరిస్థితిని స్థిరీకరిస్తాయన్నారు. కొన్ని రంగాల్లో మాంద్యం, ద్రవ్యోల్బణం పెరుగుదల ఉన్నాయని శ్రీ పాయ్ ఒప్పుకున్నారు

మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు రంగం ప్రాధాన్యత ఎంతో ఉందంటూ ప్రైవేటు రంగానికి అతి [illegible] ప్రైవేటు రంగమే కాని మరొకటి కాదన్నారు. "ప్రైవేటు వాణిజ్యం, ప్రైవేటు యాజమాన్యంపై నా [illegible] ఉంది" అని స్పష్టం చేశారు.

హుసాక్ ఎన్నిక

ప్రాగ్, మే 29

చెకోస్లోవేకియా నూతన అధ్యక్షునిగా గుస్తావ్‌హుసాక్ నేడిక్కడ ఎన్నికయ్యారు.

ఫెడరల్ అసెంబ్లీ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది హుసాక్ అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఏకగ్రీవంగా ప్రతిపాదించిందని చెటికా వార్తా సంస్థ తెలిపింది

80 ఏళ్ళ వయసుగల లుడ్విగ్ స్వబోడా స్థానంలో నూతనంగా ఎన్నికైన హుసాక్ స్లొవాక్ జాతీయులు. ఇంతవరకూ ఉన్న అధ్యక్షులంతా చెక్ జాతీయులు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పదవిలోకూడా హుసాక్ కొనసాగుతారు ఆయన ఎన్నిక సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ అభినందన సందేశం పంపారని టాస్ తెలిపింది.

ఆక్రమిత కాశ్మీర్ విముక్తికి విజ్ఞప్తి

అబ్దుల్లాకు ఖయ్యూం లేఖ

శ్రీనగర్ మే 29

"ఆజాద్ కాశ్మీర్"ను విముక్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆక్రమిత కాశ్మీర్ మాజీ ప్రధాని అబ్దుల్ ఖయ్యూంఖాన్ ముఖ్య మంత్రి షేక్ అబ్దుల్లాను కోరారు.

'ఆజాద్ కాశ్మీర్' ప్రజలను మీరు తక్షణమే కాపాడకపోతే వారింకా బానిస బంధనాల్లోనే ఉండిపోతారు" అని షేక్‌కు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. ఉర్దూ పత్రిక "[illegible]"లో ఈ లేఖ ప్రచురితమైంది షేక్ అబ్దుల్లా సన్నిహితుడైన పార్లమెంటు సభ్యుడు షమీమ్ అహ్మద్ షమీమ్ ఈ పత్రిక సంపాదకుడు

మంత్రివర్గ సమావేశాల బహిష్కరణకు స్వస్తి

పోర్చుగల్ సోషలిస్టుపార్టీ చే

లిస్బన్, మే 29

మంత్రివర్గ సమావేశాల బహిష్కరణను తాత్కాలికంగా విరమించాలని పోర్చుగల్ సోషలిస్టు పార్టీ నేడు నిర్ణయం తీసుకుంది

మిశ్రమ మంత్రివర్గంలో కొనసాగాలా లేదా అనే అంశంపై సైనిక నాయకులతో చర్చలు జరపాలని పార్టీ అభిప్రాయపడుతున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేయబడింది.

అంగోలాలో క్లిష్ట పరిస్థితిని గురించి చర్చించేందుకు నేడు ఏర్పాటు చేయబడిన మంత్రివర్గ సమావేశానికి తాము, న్యాయ శాఖ మంత్రి సాల్గాడో జెన్హా హాజరవుతారని గతరాత్రి సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మారియో సోర్స్ ప్రకటించారు.

బీరుట్‌లో ప్రశాంతత

బీరుట్ మే 29

ప్రధాన మంత్రిగా రషీద్ కరామీ నియామకం అనంతరం నేడు లెబనాన్ రాజధానిలో ప్రశాంత స్థితి నెలకొంది

గత రాత్రి మాత్రం బీరుట్ తూర్పు శివార్లలో మితవాద ఫాలాంగిస్టుల జిల్లాకు, పాలస్తీనా గెరిల్లాల అధిపత్య ప్రాంతానికి సరిహద్దుల్లో రాకెట్, మోర్టారు కాల్పులు జరిగాయి

ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు వివిధ వర్గాలతో కరామీ చర్చిస్తున్నారు. రాజధానిలో షాపులు బ్యాంకులు తెరిచి దాదాపు రోడ్లపై రద్దీగా ఉంది. గత వారం మాదిరి సాయుధులు [illegible]

ఉత్కళ సర్వోదయ మండలిలో విభేదాలు

కటక్ మే 28

ఉత్కళ సర్వోదయ మండలిలో జయప్రకాశ్ అనుకూల వ్యతిరేక వర్గాలమధ్య తీవ్ర విభేదాలు రేకెత్తాయి. ఇక్కడకు సమీపంలోని దెంకనాల్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న సర్వోదయ మండలి మహాసభ తీవ్ర గందరగోళంతో ముగిసింది.

"కొంతమంది సభ్యులపై దాడి చేయటానికి ప్రయత్నించిన కమ్యూనిస్టు" సహాయంతో మహాసభలో గందరగోళాన్ని సృష్టించడంతో నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక జరుగలేదని జె పి అనుకూలవర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే నూతన ఆఫీసు బేరర్లను మహాసభ ఎన్నుకున్నట్లు జె పి ప్రతికూల వర్గం ప్రకటించింది. పాత అధ్యక్షులే నూతన అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనట్లు వీరు తెలిపారు

దక్షిణ వియత్నాం విప్లవ కమిటీలు

సైగాన్, మే 3

దక్షిణ వియత్నాంలో అన్ని రంగాల నిర్వహణకు రాజ్యాధికార ప్రజా సంస్థలు ఏర్పడుతున్నాయి

సైగాన్‌వద్ద [illegible] 16 ప్రాంతాలకు 14 కేంద్రాలలో ప్రజా విప్లవ కమిటీలు ఏర్పడ్డాయని "విముక్త సైగాన్" పత్రిక ఉటంకిస్తూ టాస్ తెలిపింది.

ఇదేవిధంగా దేశమంతటా ఏర్పడే కమిటీలలో రహస్య జీవితం గడిపి ఏళ్ళ తరబడి పోరాటం సాగించిన ప్రముఖులు, మార్క్సిజం లెనినిజం అధ్యయనం చేసిన ప్రజా ప్రతినిధులు ఉన్నారు

ప్రధాని మంత్రి క్యూబా పర్యటన

వచ్చే మాసం

హవానా, మే 28

జూన్ చివరివారంలో భారత ప్రధాని శ్రీమతి గాంధీ క్యూబాలో అధికార పర్యటన జరుపగలరని నేడిక్కడ అధికారవర్గాలు తెలిపాయి.

క్యూబా ప్రధానమంత్రి కాస్ట్రో, ఇతర నాయకులతో శ్రీమతి గాంధీ చర్చలు జరుపుతారు.

నాటో కూటమిపై గెరాల్డు ఫోర్డు వివరణ

బ్రస్సెల్స్ మే 2.

ఉత్తర అట్లాంటిక్ కూటమి అమెరికా విధానంలో మూలరాయిగా నిలచి వుంటుందని నేడు ఇక్కడకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు గెరాల్డు ఫోర్డు చెప్పారు ఉత్తర అట్లాంటిక్ కూటమి దేశాల సభలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు

కూటమి రక్షణ ఏర్పాటు పటిష్ఠవంతంగా వున్నప్పుడే తూర్పు యూరప్‌లో ఉద్రిక్తత సడలుతుందని ఆయన అన్నారు

జనతాఫ్రంటు అభ్యర్థుల్లో చీకటిశక్తుల ప్రతినిధులు

అహమ్మదాబాద్ మే 29

అభ్యర్థుల ఎంపికలో తాము నూతన [illegible] అవలంబించామని గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతిపక్ష జనతా ఫ్రంటు [illegible] చేస్తున్న ప్రచారం కేవలం బూటకమే.

వారు అవలంబించిన నూతన సూత్రం అంతర్యం ఏమిటంటే భూస్వాములు, వ్యాపారస్తులు ఒక్క మాటలో చెప్పాలంటే దొంగ వర్తకులకు సంబంధించిన ప్రతినిధులను ఎంపిక చేయడమే

వారు ఎంపికచేసిన కొందరు అభ్యర్థుల పూర్వరంగం చాలా ఆసక్తిదాయకంగా ఉంది. అంతేకాదు, గుజరాత్‌లోని ఒక పత్రిక బాహాటంగా చెప్పుకొనే మాదిరి వింటే, వారు ఎంపిక చేసిన అభ్యర్థుల దుష్ట చరిత్ర, చీకటి శక్తులతో వారికిగల సంబంధాలు బయటపడి తాయి

వారు నిలబెట్టిన అనేకమంది అభ్యర్థుల్లో ఎందరో దొంగ వర్తకులు, దొంగ నిల్వదారులు, బినామీ భూస్వాములు, బినామీ వ్యాపారస్తులు, దొంగ వర్తకులతో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సంబంధాలు కలవారు వున్నారు.

కచ్ఛ జిల్లానుండి మాజీ మహారాజా [illegible] ప్రాంతాలలో పోటీ చేస్తున్నారు. అనేకమంది అభ్యర్థులు పరోక్షంగా సహాయం అందచేస్తున్నారు

అభ్యర్థుల ఎంపికలో కులానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది ఎక్కడ [illegible] నియోజకవర్గాల్లో ఏ కులం అధిక సంఖ్యాకులుగా ఉంటే ఆయా కులానికి చెందిన వారినే అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

[illegible] చేసినట్లు విపరీతంగా చెబుతున్నారే తప్ప, అత్యధిక సంఖ్యాక అభ్యర్థులు వృద్ధులై వున్నారు. అయితే వారు కాము యువకులమని చెప్పుకొంటున్నారు.

జనతా ఫ్రంటులో ఆర్. యస్. యస్ అనుకూలుర [illegible] పెత్తనం.

తాము ఎంపిక చేసిన అభ్యర్థుల్లో పెద్ద భూస్వాములు ఎవరూ లేరని ఒక ప్రక్క పెద్దగా ప్రచారం చేస్తున్నా, కాంగ్రెసుకు చెందినవారిని 10 మందిని కె యం యల్ పి నుండి 10 మందిని జనతాఫ్రంటు అభ్యర్థులుగా ఎంపికచేసిన విషయం స్పష్టం అవుతుంది.

ఎన్నికల రంగంలో పోటీ చేస్తున్న 814 మంది అభ్యర్థులలో 400 మందికి పైగా డిపాజిట్లు కోల్పోతారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్ మహాసభ

ఒంగోలులో

ఒంగోలు మే 28

ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్ ప్రకాశంజిల్లా శాఖ మహాసభ గతనెల 27 న ఇక్కడ సంఘ కార్యాలయంలో జరిగింది

40 మంది సభ్యులు గుంటూరుజిల్లా సంఘ కార్యదర్శి, రాష్ట్రసంఘ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు హాజరైన ఈ మహాసభకు జిల్లాసంఘ అధ్యక్షులు అధ్యక్షత వహించారు

1974-75 సంవత్సర సంఘ కార్యకలాపాలపై సంఘ కార్యదర్శి, ఆదాయవ్యయాలపై కోశాధికారి నివేదికలు ప్రవేశపెట్టారు.

సంఘ సమస్యలను, ప్రకాశంజిల్లా వైద్యశాఖాధికారిణి చేస్తున్న అక్రమ బదిలీలను మహాసభ చర్చించింది

[illegible] స్థానే హెల్త్ ఇన్‌స్పెక్టర్లను నియమించరాదని, ప్రకాశం జిల్లా వైద్య శాఖాధికారిణి చేస్తున్న అక్రమ బదిలీలను ఆమోదించవద్దని మహాసభ కోరింది

ఈ బదిలీలను నిలుపు చేసేందుకు సంఘం యాజమాన్యం పై వత్తిడి తెచ్చి నిరాహార దీక్షకు ఉపక్రమించాలని నిర్ణయం తీసుకొన్నారు.

ఖమ్మం జిల్లా వార్తలు

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్

యాజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలు

పాల్వంచ, మే 28

ఖమ్మంజిల్లా, పాల్వంచలో వున్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలు నానాటికి పెచ్చరిల్లిపోతున్నాయి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు ఇంతకాలంగా ఐ ఎన్.టి యు సి నాయకత్వాన పనిచేస్తున్న యూనియన్ నాయకులు, యాజమాన్యం కలసి కార్మికులకు రావలసిన న్యాయమైన సదుపాయాలివ్వటానికి సమ్మతించక, కార్మికులను తమ బానిసలుగా భావిస్తూ దీనికి పర్యవసానంగా [illegible] వ్యవహరిస్తూ వచ్చారు. కార్మికుల [illegible] ఏర్పాటుచేయుట లాంటి సామాన్యకోర్కెలను కూడా పరిశీలించ లేదు ఇంతకాలం దారుణంగా, యస్ టి యు సి నాయకత్వాన [illegible] వుంటున్న కార్మికులు విసిగెత్తి ఎ ఐ టి యు సి నాయకులను ఆహ్వానించి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షులుగాను శాసనసభ్యులు శ్రీ మహ్మద్ రజబ్ అలీ ఉపాధ్యక్షులుగాను ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం కొమరయ్య గారితోపాటుగా "పవర్ హౌస్ వర్కర్సు యూనియన్" ఏర్పాటుచేసుకున్నారు కార్మికులు ఎ.ఐ.టి.యు.సి. నాయకత్వాన సమీకృతులవుతుండేసరికి సూపరింటెండెంటు గారికి కంటగింపుగా మారింది [illegible] విరోధించాలని ప్రయత్నించారు. కాని కార్మికులు అమితోత్సాహంగా మేడే కార్యక్రమాన్ని జరుపుకున్నారు [illegible] కార్యాలయంలోని ఒక చిన్న గదిలో కార్మికులు తమ ఆఫీసు పెట్టుకొనగా సూపరింటెండెంటు సహించలేక వారిని వేసుకొని కావలా పెట్టించారు ఇలాంటి ఇబ్బందులన్నిటిని అధిగమించి కార్మికులు మనో నిబ్బరంగా తమ సంఘాన్ని బలపరచుకొంటున్నారు (వి. వి.)

ఉత్తరాల బట్వాడాలో జాప్యం

భద్రాచలం, మే 22

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఇటీవల ఉత్తరాల బట్వాడాలో జాప్యం జరుగుతున్నది గతంలో ఆయా గ్రామాల పోస్టు చేసిన ఉత్తరం మరునటిరోజుకు ఇక్కడికి చేరేది కాని ప్రస్తుతం రెండురోజులకు గాని రావటం లేదు.

ఉత్తరాలను బట్వాడా చేయుటలో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్నది టెలిగ్రామ్‌ల విషయంలో కూడా ఇలాగే జరుగుతున్నది.

ఇక్కడనుండి ఉత్తరాలను కొత్తగూడెం (భద్రాచలంరోడ్డు రైల్వేస్టేషన్)కు పంపవలసి వుంది. ఉత్తరాలను ఆర్ టి సి బస్సులలో తీసుకువెళ్ళాలి పోస్టల్ వ్యాను టపాను బస్ స్టాండుకు తీసుకువెళ్ళేసరికి, కండక్టర్లు బ్యాగులను తీసుకునేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని పోస్టల్ ఇన్‌స్పెక్టరుకు తెలియజేసినా ఆయన ఎలాంటి చర్యలు తీసుకోలేదు

ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని ఉత్తరాలు టెలిగ్రామ్‌లు సకాలంలో బట్వాడా అయ్యే విధంగా చూడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఖమ్మం పట్టణ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం

ఖమ్మం, మే 29

ఖమ్మంపట్టణంలో వున్న వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు మొన్న 19 వ తేదీ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు హాలులో శ్రీ తనుమోజు గోపాల్‌రావు అధ్యక్షతన సమావేశమై ఆ యా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం ఏర్పాటు చేసుకున్నారు

అధ్యక్షులుగా శ్రీ తనుమోజు గోపాల్‌రావు (కో ఆపరేటివ్ బ్యాంకు) కార్యదర్శిగా శ్రీ యస్ మొహినొద్దీన్ (స్టేట్ బ్యాంకు) సహాయ కార్యదర్శులుగా శ్రీ బి. సుధాకర్ (యూనియన్ బ్యాంకు) శ్రీ వి. భాస్కరరావు (కెనరా బ్యాంకు) కోశాధికారిగా శ్రీ డి వి. రామారావు (కెనరా బ్యాంకు) వీరుగాక మరి 10 మంది సభ్యులను సెంట్రల్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు త్వరలోనే జిల్లా యూనియన్‌ను కూడా స్థాపించాలని నిర్ణయించారు

కొత్తగూడెం 3 వ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై తక్షణ చర్యకు డిమాండ్

ఖమ్మం, మే 28

ఖమ్మంజిల్లా కొత్తగూడెం డివిజన్ [illegible] ఫారెస్టు వాచరు శ్రీ యం. బాబూరావు డ్యూటీలో వుండగా పిలిపించి మూడు రోజులపాటు నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన కొత్తగూడెం 3 వ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టరుపై తక్షణమే చర్య తీసుకోవలసిందిగా శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ రజబ్ అలి డిమాండ్ చేశారు

రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఆయన పై మేరకు లేఖలు వ్రాశారు.

ప్రజాస్వామ్య పాలనలో ఇలాంటి పాశవిక చర్యలు కొనసాగించిన ఈ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరును వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

ఈ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై తగిన చర్య తీసుకునేవరకు [illegible] జిల్లా అటవీశాఖ ఉద్యోగులను ఆయన కోరారు.

ఆసిఫాబాద్ డిపో ఆర్. టి. సి. బస్సుల అవ్యవస్థ

ఆసిఫాబాద్ మే 28

ఆసిఫాబాద్ నుండి ఆర్ టి సి బస్సులను అధికారులు సరిగా వేళకు నడుపనందున ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు డిపోలో ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కూడా లేవు

ఇటీవల బస్ ఫుట్‌బోర్డ్‌పై ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణీకుడు క్రిందపడి మరణించాడు. బస్సుల [illegible] రద్దుచేయబడిన బస్సులను గురించి ప్రయాణీకులకు తెలియచేయుటం లేదు. పట్టణం నుండి డిపోకి వెళ్ళే బస్సులను [illegible] మార్గం గుండా కాకుండా [illegible] మళ్ళించినందున ప్రజలకు అసౌకర్యం ఏర్పడింది

ఈ అంశాలను పరిశీలించి సరైన చర్య తీసుకోగల సమర్థుడైన అధికారిని [illegible] ఆదిలాబాద్ జిల్లా [illegible] శ్రీ నర్సయ్య ఒక ప్రకటనలో కోరారు

కార్యాచరణ కార్యక్రమం

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి చే

వరంగల్, మే 25

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ సమితి సమావేశం యీ నెల 14, 15 తారీఖుల్లో జిల్లా పార్టీ కార్యాలయంలో ఆర్. మల్లారెడ్డి, [illegible] గారల అధ్యక్షతన జరిగింది సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ తోట సత్యనారాయణరావు రాజకీయ రిపోర్టు ఇచ్చారు భూసంస్కరణల చట్టం అమలు, మిగులు భూముల ఆక్రమణ, [illegible] జయప్రకాశ్ నారాయణ్ ఆందోళనను ఎదుర్కొనటం, పార్టీ సభ్యులను రాజకీయ సాహిత్య అధ్యయనం, [illegible] అంశాలపై కార్యాచరణ కార్యక్రమం రూపొందించబడినది. వివిధ ప్రజాసంఘాల సబ్ కమిటీలు సహా [illegible] సమీక్షించబడింది

వరంగల్ [illegible] కార్మికుల [illegible] మార్చాలని, మరియు వారి కొరకై జరుగుతున్న పోరాటాన్ని బలపర్చాలని, అలాగే వరంగల్ పట్టణ మంచినీటి సమస్య పరిష్కారం కొరకు [illegible] ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని, కృష్ణస్వామిగారి భూ [illegible] ఉత్తర్వును రద్దు చేయాలని తీర్మానించారు.

కడపజిల్లా ప్రజానాట్యమండలి నూతన కార్యవర్గం

పులివెందుల, మే 24

ఈనెల 20 వ తేదీ సాయంత్రం పులివెందులలో కడపజిల్లా ప్రజానాట్యమండలి సమావేశం శ్రీ బి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లా కన్వీనర్ శ్రీ హుస్సేన్ బాబు జిల్లా ప్రజానాట్యమండలి ఉద్యమాన్ని సమీక్షించారు.

తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీ నాగభూషణం గతంలో ప్రజానాట్యమండలి నిర్వహించిన పాత్రను వివరించారు. నేడు ప్రజాకళారూపాలను ప్రోత్సహించి వాడుకలోవున్న కళాకారులకు తగిన ప్రోత్సాహం కలిగించి ఈ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని యువకులను ఉద్బోధించారు. జిల్లా ప్రజానాట్యమండలి నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది

శ్రీ బి సుబ్బారెడ్డి అధ్యక్షులుగా, శ్రీ చౌదరి [illegible] ఉపాధ్యక్షులుగా శ్రీ హుస్సేన్‌బాబు కార్యదర్శిగా, శ్రీ డి వి. [illegible] సహాయ కార్యదర్శిగానూ మరో 7 గురు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

గ్రంథాలయ భవన ప్రారంభం

పాత మంగళగిరి యువజన సంఘంచే

మంగళగిరి, మే 24

పాత మంగళగిరి యువజన సంఘం స్వయంకృషితో నిర్మించుకున్న 30 వేల రూపాయల విలువగల గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు మంగళగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ గోలి గోపాలరావు అధ్యక్షత వహించారు.

సభలో మున్సిపల్ కమీషనరు శ్రీ కె వెంకటేశ్వరరావు సి, కె హిందూ హైస్కూలు హెడ్‌మాస్టర్, శ్రీ నిడమర్తి భావన్నారాయణ జూనియర్ కాలేజి కరస్పాండెంటు శ్రీ ప్రగడ ఆదిసత్యనారాయణ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ బి. టి. సూర్యనారాయణలు యువజనసంఘ కృషిని శ్లాఘించారు. ప్రజల విజ్ఞాన వికాసానికి యువజన సంఘం దోహదం చేయగల ఇటువంటి గ్రంథాలయ భవనాలు యింకా నిర్మించి ప్రజల విజ్ఞాన ప్రగతికి దోహదం చేయాలని అందుకు ప్రభుత్వం తగిన అవకాశం చూపాలని కోరారు.

శ్రీ పూల రామాంజనేయులు కృతజ్ఞతలతో సభ ముగిసింది సభానంతరం [illegible] వినోద ప్రదర్శనలు నాటికల ప్రదర్శనలు జరిగినవి, (వి వి)

బొబ్బిలి పట్టణానికి నీటి సరఫరా: మంత్రి సుబ్బారాయుడు హామీ

విజయనగరం మే 24

బొబ్బిలి పట్టణానికి 18 [illegible] రోజులలో మంచినీటి సరఫరా జరుగుతుందని పురపాలక మంత్రి శ్రీ [illegible] సుబ్బారాయుడు యీనెల 14 న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

బొబ్బిలి మహారాజావారు [illegible] ఫ్యాక్టరీ [illegible] పథకంలో ప్రజల అవసరం నిమిత్తం రోజుకు 2 లక్షల గాలన్ల నీటిసరఫరా పథకానికి ఈనెల 28 వ శంకుస్థాపన చేసినట్లు ఆయన చెప్పారు

ఈ పథకం [illegible] పూర్తి చేయబడుతుందని పథకం పూర్తయ్యాక ఇంటింటికీ కావలసిన వారికి వెయ్యి రూపాయలు డిపాజిట్ చేస్తే కనెక్షన్ ఇవ్వబడుతుందని చెప్పారు.

విజయనగరం మంచినీటి పథకం పని [illegible] సాగించవలసిందిగా [illegible] 2 లక్షల రుణం ఇవ్వవలసిందిగా స్థానిక శాసన సభ్యులు శ్రీ అప్పలనాయుడు, మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ మంత్రిని కోరారు.

విజయనగరంలో కమ్యూనిటీ హాలు

విజయనగరంలో కమ్యూనిటీ హాలు కొరకు [illegible] ప్రజలనుండి డబ్బు వసూలు చేసి స్థలం ఇవ్వడం శంకుస్థాపన చేయడం జరుగుతుందని పురపాలకశాఖా మంత్రి శ్రీ [illegible] సుబ్బారాయుడు చెప్పారు

విజయనగరంలో అనేక సంవత్సరాలుగా కమ్యూనిటీ హాలు కొరత, నివారించే ఉద్దేశంతో 1971 లో స్థానిక శాసన సభ్యులు శ్రీ అప్పన్నదొర అధ్యక్షతను ఒక కమిటీ ఏర్పడినది.

తిరిగి ఈ కమిటీవారు ఈ మధ్యనే సమావేశమై మునిసిపల్ సర్కసు గ్రౌండ్‌లో స్థలాన్ని కోరడం, ఆ స్థలం యివ్వడానికి మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు అంగీకరించడం, ప్రభుత్వ ఆమోదం పొందడం జరిగింది

ఈ విషయాన్ని పత్రికలద్వారా మంత్రి దృష్టికి తీసుకొని రావడంతో ప్రజలనుండి డబ్బు వసూలుచేసిన తరువాతనే కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు శంకుస్థాపన చేయుటం జరుగుతుందని అన్నారు.

విజయనగరం సర్వేసంఘ ఎన్నికలు

విజయనగరం, మే 18

విజయనగరం సర్వేసంఘ ఉద్యోగుల సంఘ [illegible] ఈనెల 8 వ తేదీన సమావేశమై 1975-76 సంవత్సరానికి ఈ క్రిందివారిని ఆఫీసు బేరర్లుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా [illegible] సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా నూర్ మహమ్మద్, కార్యదర్శిగా శ్రీ కె రాజగోపాలరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె వి. [illegible] కోశాధికారిగా శ్రీ కె తమ్మి నాయుడు ఎన్నికయారు

సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ యం.డి బహదూర్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు

బి.పి.యం.యం. హెచ్. పాఠశాల 50 వ వార్షికోత్సవం

విజయనగరం మే 21

స్థానిక బి. పి. యం. యం. హెచ్ పాఠశాల 50 వ వార్షికోత్సవం ఈనెల 10 వ తేదీన ఇక్కడ జరిగింది

మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. పెదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, న్యాయవాది శ్రీ పి.వి. సుబ్బారావు విద్యా సంబంధమైన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు

ఉత్సవాలకు యం. ఆర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్. సి. శర్మ అధ్యక్షత వహించారు

సాంస్కృతిక, వక్తృత్వ, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి సీతాశర్మ బహుమతులను అందజేశారు.

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ డి రామారావు మాట్లాడుతూ పాఠశాలలో షిఫ్ట్ పద్ధతిని రద్దు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. 1975-76 లో పాఠశాల వజ్రోత్సవాలు జరుగుతాయన్నారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు మాట్లాడుతూ షిఫ్ట్ పద్ధతి రద్దుకు ప్రయత్నించగలనని అన్నారు

గొల్లపూడి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సస్పెన్షన్

మచిలీపట్నం, మే 28

గొల్లపూడి గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ యస్. [illegible] సస్పెన్షన్‌లో వుంచినట్లు జిల్లా పంచాయితీ ఇన్‌ఛార్జి ఆఫీసర్ తెలియజేశారు

పంచాయితీ నిధుల అధికార దుర్వినియోగానికి పాల్పడినందుకు ఆయనపై ఈ చర్య తీసుకోబడింది.

శ్రీ అబ్బాయినాయుడుపై పోలీసుల దౌర్జన్యం

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా

చీపురుపల్లి, మే 26

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచరుడు [illegible]రెడ్డి కృష్ణమూర్తి నాయుడు నిన్న ఇక్కడకు వచ్చినపుడు వారికి మెమొరాండం సమర్పించేందుకు వచ్చిన కమ్యూనిస్టు నాయకులు శ్రీ అబ్బాయినాయుడుపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారు

స్టేజిమీద నుండి ఆయనను పోలీసులు క్రిందకు త్రోసివేశారు

ముఖ్యమంత్రి సభ ముగిసేవరకు స్థానిక పోలీసులు శ్రీ అబ్బాయి నాయుడును కస్టడీలో వుంచారు.

స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇతర కాంగ్రెస్ నాయకులు మెమొరాండాలు సమర్పించారు.

సభలో తమ ప్రభుత్వం చేసిన ఘనకార్యాలను గురించి మాత్రమే చెప్పుకున్నారు ప్రజలను వేధిస్తున్న కరువు సమస్యను దాటవేయటంవల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

శ్రీ అబ్బాయి నాయుడును మంత్రికి మెమొరాండం సమర్పించేందుకు అనుమతి ఇవ్వని పోలీసుల చర్యను ప్రజలు నిరసించారు

పోలీసుల అసభ్య ప్రవర్తన

పోలవరం, మే 25

పోలవరంలో గత నెల 14 వ తేదీన డి. రామచంద్రం, డి సత్యనారాయణ అనే ఇద్దరు కానిస్టేబుళ్ళు శ్రీ వరదా [illegible] వారి ఇంటిలో అక్రమంగా ప్రవేశించి ఇంటిలో స్నానం చేస్తున్న కామావారి కోడలిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు.

ఈ విషయాన్ని కామావారు జిల్లా పోలీసు అధికారుల దృష్టికి తేగా కేసు నమోదు చేయవలసిందిగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పోలవరం సబ్ ఇన్‌స్పెక్టరును ఆదేశించారు

యస్ ఐ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు

డి. సత్యనారాయణ అనే పోలీస్ కానిస్టేబుల్ డ్యూటీ సరిగా చేయనందున ఎస్.పి సస్పెండ్ చేశారు.

70 లీటర్ల దొంగ సారా పట్టివేత

కాకినాడ ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్, [illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఈనెల 11 న కొరుటూరు శివగిరి [illegible] గ్రామాలలో దాడి జరిపి 70 లీటర్ల దొంగ సారాను పట్టివేశారు

ఈ గ్రామాలలో ప్రభుత్వం సారాకొట్టు ఏర్పాటు చేయలేదు. దొంగతనంగా సారా అమ్ముతున్న వారిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేశారు

ఈ గ్రామాలలో దొంగసారా అమ్మకాన్ని గురించి ప్రొహిబిషన్ యస్ ఐ కి తెలిపినా ఎటువంటి చర్య తీసుకోలేదు ఈయన మద్దతుతో కేసును రద్దు చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి

ఈ గ్రామాలలో ప్రస్తుతం దొంగసారా అమ్మకం మామూలుగానే కొనసాగుతున్నది.

దొంగతనాల వెల్లువ రౌడీల దౌర్జన్యం

పల్నాడు తాలూకా గ్రామాల్లో

దాచేపల్లి మే 26

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా దాచేపల్లి పోలీస్ స్టేషన్ క్రింద వున్న గ్రామాలలో దొంగతనాలు [illegible] స్త్రీలపై అత్యాచారాలు నిరాఘాటంగా సాగుతున్నాయి, అంతేకాదు వ్యభిచారగృహాలు జూదగృహాలు పెద్దఎత్తున నడుపబడుతున్నాయి.

సబ్ ఇన్‌స్పెక్టరుతోసహా యీ స్టేషన్‌లోని పోలీసులు మామూళ్ళకు అలవాటుపడి ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు

దాచేపల్లిలో సబ్ ఇన్‌స్పెక్టరు ఇంటి సమీపంలో [illegible] వ్యభిచార గృహాలు నిరాఘాటంగా నడుస్తున్నాయి. ఆ సమీపంలోని గృహస్తులు కాపురం వుండటమే అసాధ్యమైపోతున్నది వాటిని అరికట్టుటకు ఇంతవరకు పోలీసులు ఎటువంటి చర్యలు గైకొనుటలేదు

దాచేపల్లి దాని పరిసర గ్రామాలలో జూద గృహాలు బహిరంగంగా పెద్దఎత్తున నడుస్తున్నాయి

దాచేపల్లి, నారాయణపురం, ముత్యాల గ్రామాలలో ఎవరో ఒకరి యింట్లో దొంగతనాలు జరుగుతూనే వున్నాయి ఇవి ప్రజలు పోలీసు వారికి రిపోర్టులు చేసినప్పటికీ అరికట్టుటకు ఎటువంటి చర్యలు గైకొనుటలేదు. పైగా అవి రిపోర్టులు తీసుకొనుటానికి పోలీసువారు నిరాకరిస్తున్నారు

ఇందుకు కారణం ఉద్యోగం నుంచి రిటైరు అవనున్న ముదిపోలీసులను ఎస్ ఇన్‌స్పెక్టర్లను దాచేపల్లి నియమించటం పరిపాటిగా జరుగుతున్నది, దీనికి అందరూ తమ [illegible] అలవాటుగా మారింది,

లోగడ దాచేపల్లిలో శ్రీ అర్జున అనే ఆయన సబ్ఇన్‌స్పెక్టరుగా వున్నారు. ఆయనకు దొంగలతోనే ప్రత్యక్ష సంబంధం [illegible] ప్రకారం [illegible] హెడ్ క్వార్టర్స్ [illegible] దాచేపల్లిలోని [illegible]

యస్ ఐ. శ్రీ అర్జున స్థానంలో మరొక సబ్ ఇన్‌స్పెక్టరును నియమించారు, ఈయన కూడా క్రింది స్థాయి నుంచి ఎదిగిన [illegible] యస్ ఐ [illegible] దొంగతనాలు మరింత పెరిగాయి అందువలన ప్రజల ఆస్తిపాస్తులకు రక్షణ లేకుండా పోయింది, కనుక దాచేపల్లి పోలీసు స్టేషనులో ప్రస్తుతం కొనసాగుతున్న పోలీసు సిబ్బందిని వెంటనే బదిలీ చేసి నిజాయితీ [illegible] పోలీసు అధికార్లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

సమాపస్థితిలో వున్న బొండాడ మురుగు కాల్వ వంతెన

భీమవరం, మే 28

భీమవరం - జువ్వలపాలెం రహదారి మార్గంలోని బొండాడ మురుగుకాల్వ మీద గల వంతెన ప్రమాదకర స్థితిలో వున్నది. ఫలితంగా అన్ని రకాల వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.

ఆర్. టి.సి. బస్సులు కూడా వంతెనపై నడవడం లేదు. వంతెన రెండు వైపులకు బస్సులు నడుస్తున్నవి, ఫలితంగా ప్రయాణీకులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు వంతెనవద్ద మండు టెండలో ప్రయాణీకులు గంటల తరబడి వేచి వుండవలసి వస్తున్నది.

ఈ వంతెన 1912లో నిర్మించబడింది.

రోడ్ల దుస్థితి

ఈ రహదారిలోని [illegible] వద్ద రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. దీని మరమ్మత్తు పెండింగు కూడా రాలేదని తెలుస్తున్నది రోడ్డు అంతా గోతులతో కంకర రాళ్ళు పరచినట్లుగా వుంది

బొండాడ మురుగుకాల్వ వంతెనవద్ద విశ్రాంతి షెడ్‌ను నిర్మించి ప్రయాణీకులకు సౌకర్యాలను కలిగించగలమని జిల్లా ఆర్. టి సి మేనేజర్ శ్రీ [illegible] చెప్పారు.

ట్రేడుమార్కు హెచ్చరిక

మా క్లయింటు M/s ది అసోసియేటెడ్ కాటన్ టేప్ ఇండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ, పాలకొల్లు వారు, ఏలూరు జిల్లా కోర్టులో O.S. 2/75 నెంబరున M/s రమా పవర్లూమ్ టేపు ఇండస్ట్రీస్, పాలకొల్లు మరియు పార్టనర్లపైన ట్రేడుమార్కు యాక్టుప్రకారము ఈదిగువ చూపిన బి షెడ్యూలు మార్కును ఉపయోగించకూడదని దావాచేసి I.A. 338/75 నెంబరున ఇన్‌టెరిమ్ ఇంజంక్షన్ ఆర్డరును పొందియున్నారు.

M/s రమా పవర్లూమ్ టేపు ఇండస్ట్రీస్ మరియు పార్టనర్స్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ది 20-5-1975న పొందిన మా క్లయింట్లు తాలూకు ఇన్‌టెరిమ్ ఇంజంక్షన్ సస్పెన్షన్ ఉత్తర్వులను తిరిగి ది 27-5-1975 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు రద్దుపరుస్తూ C.M.P. 4629/75 పిటీషనులో ఉత్తర్వులు జారీ చేసినారు.

ఇందుమూలముగా మా క్లయింట్లు పొందిన I.A. 338/75 ఇంజంక్షను అమలులో వున్నదనిన్నీ మా క్లయింట్లు తాలూకు A షెడ్యూలు రిజిష్టరు ట్రేడ్‌మార్కును పోలిన B షెడ్యూలు మార్కుగల నవారు అమ్ముట, ప్రదర్శించుట, షో కేసులయందుంచుట చట్టరీత్యా నేరము కాగలదు. కావున డీలర్లు, స్టాకిస్టులు, కొనుగోలుదారులు B షెడ్యూలు మార్కుగల నవారు గాని, అందుకు సంబంధించిన యితరవిధములయిన అడ్వర్టయిజ్‌మెంటులుగాని గమనించిన వెంటనే మాకుగాని, మా క్లయింటుకుగాని తెలియపరచినయెడల అట్టివారిపై తగు సివిలు, క్రిమినలు చర్యలు తీసికొనగలమని తెలియచేయుడమైనది.

—సి. యస్. ప్రకాశరావు, నర్సాపురం
—మోచర్ల రాజారాం, నర్సాపురం
—సి. కె. రంగాచారి, ఏలూరు
వాది తరపు అడ్వకేట్లు.

A షెడ్యూలు

B షెడ్యూలు

సోవియట్ వ్యతిరేకకూటమిలో సామ్రాజ్యవాదులతో చైనామిలాఖత్

సోవియట్ రక్షణమంత్రి ఆండ్రీ గ్రెచ్కో విమర్శ

మాస్కో, మే 29

సోవియట్‌ను పశ్చిమాన తూర్పున ఇక్లిష్ట స్థితిలో పెట్టే సోవియట్ వ్యతిరేక సంఘటన ఏర్పాటుచేయడంలో సామ్రాజ్యవాదులు, చైనా చేతులు కలుపుతున్నారని రక్షణమంత్రి ఆండ్రీ గ్రెచ్కో పేర్కొన్నారు.

విశాఖదారుల సమావేశాన్నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ప్రపంచంలో సామ్రాజ్యవాదులను పేర్కొంటూ "అవి వృద్ధినొందిన దురాక్రమణశక్తులు అస్త్రసన్యాసం చేయలేదు" అనీ, మరో యుద్ధ ప్రమాదాన్ని నివారించేందుకు సోవియట్ యూనియన్ శాయశక్తులా కృషిచేస్తోంది" అని చెప్పారు.

సోవియట్ శాంతి కార్యక్రమానికి విశ్వవ్యాపితంగా గుర్తింపు వచ్చిందని, ప్రజల మధ్య సుస్థిరశాంతి స్నేహాలకోసం, భిన్న సామాజిక వ్యవస్థలు గల దేశాల మధ్య సంబంధాలు శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికగా ఉండేందుకూ మన పార్టీ, సోషలిస్టు దేశాల సోదర పార్టీలతో కలిసి నిరంతరం పోరాడుతోందని ప్రతిఘాతక శక్తుల ఎదిరింపును అడ్డగించి సోషలిస్టు దేశాలమధ్య చీలిక తెచ్చి సోవియట్ శాంతి ధోరణిని [illegible] కష్టమయ్యేట్టుచేసే పశ్చిమాన, తూర్పున కూడా సోవియట్‌ను ఇరకాటపు పరిస్థితిలో పెట్టడానికి చైనా ప్రయత్నిస్తోందిఅన్నారు.

సామ్రాజ్యవాదం యూరప్‌లో తన సైనిక స్థావరాల్ని పెంపొందించుకుని ఆగ్నేయాసియా, మధ్యాసియా, తూర్పు మధ్యధరా సముద్ర ప్రాంతాల్లో తన యుద్ధ సన్నాహాల్ని తీవ్రతరం చేస్తోందని సోవియట్ యూనియన్ సైనిక [illegible] సమావేశంలో మార్షల్ గ్రెచ్కో చెప్పారు.

సోవియట్ వ్యతిరేక ఐక్య కూటమిలో సామ్రాజ్యవాదం చైనాకు ప్రత్యేక స్థానం ఇస్తోందని అన్నారు.

సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా బహిరంగ పోరాటం సాగించే పంథాను అనుసరిస్తున్న పెకింగ్ నాయకులు అవగాహన ప్రపంచ సోషలిస్టు వ్యవస్థకే వ్యతిరేకంగా వున్నట్లు కనబడుతోందని ఆయన స్పష్టీకరించారు.

పెకింగ్ కొనసాగిస్తున్న సైనిక, రాజకీయ ఎత్తులు, సామ్రాజ్యవాద్యానికి అడ్డుకోటగాను, సోషలిస్టు దేశాలను చీల్చేదిగాను సోవియట్ యూనియన్ శాంతియుత విధానాన్ని కొనసాగించడం మరింత ఇబ్బందికరంగా వుండేటట్లు చేసేదిగాను ప్రాక్ పశ్చిమాలలో సామ

మిస్ ఫైర్

రాజ్‌కోట్, మే 29

జునాగడ్ జిల్లా పోరబందర్ మండలంలో పోటీచేస్తున్న జనతా ఫ్రంట్ అభ్యర్థి కారుపై విన్న కాంగ్రెస్‌వారి జీపునుండి రెండు రౌండ్ల కాల్పులు జరిగాయని విన్న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు తప్పుడు సమాచారమని తేలింది.

జీపునుండి ఎవరూ కాల్పులు జరపలేదు జీపు ఇంజన్ మిస్‌ఫైర్ కావా కాల్పులవంటి శబ్దం వచ్చింది. ఆ జీపుకి ఆ ఇబ్బంది రోజూ మామూలేనని పోలీసు అధికార్ల పరిశీలనలో తెలిసింది.

సభలు సమావేశాలు

జూన్ 1వ తేదీ మధ్యాహ్నం బందరు టౌన్‌హాలులో బందరు తాలూకా భూసంస్కరణల సదస్సు జరుగుతుంది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రారంభించే ఈ సదస్సులో శ్రీయుతులు గుజ్జుల యలమందారెడ్డి, కాటమూరి దేవసుందరరావు మోదుమూడి శ్రీహరిరావు ప్రసంగిస్తారు.

ఢిల్లీలో జల్లులు

న్యూఢిల్లీ, మే 29

ఎండలతో మాడిపోతున్న రాజధానిలో సాయంత్రం తొలకరి జల్లులు చల్లదనాన్ని తెచ్చాయి.

బీహారు విద్యార్థి కార్యాచరణకమిటీఖండన

ప్రభుత్వ నిర్ణయంపై

పాట్నా, మే 29

ఉగ్రవాదుల బెడదను ఎదుర్కొనుటకు పేదల రక్షణకై పాట్నా, భోజపూర్ జిల్లాల్లో లైసెన్సులిచ్చే [illegible] ఆయుధాలు ఇవ్వాలని బీహారు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బీహారు విద్యార్థి కార్యాచరణ కమిటీ ఖండించింది.

ఆ ప్రాంతంలో తమ హక్కులకై పోరాడుతున్న భూమిలేని పేదలను, హరిజనులను అణచివేసేందుకు ఈ చర్య తీసుకోబడిందని విమర్శించింది.

బలహీన వర్గాల భూమిలేని పేదల, హరిజనుల సంక్షేమానికి గాకుండా భూస్వాముల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొంది.

నక్సలైట్లతో పోరాటమనే పేరుతో ఆగడాలు [illegible] పోలింగు బూతులను స్వాధీనం చేసుకోవడానికి "గూండాలను" సాయుధులగా చేయడమేనని కమిటీ ఆరోపించింది.

మీ ఆర్థిక అవసరాలకు
కల్పతరువు లాంటిది
ఇండియన్ బ్యాంకు



నేడు మానవుని ఉత్తమ స్నేహితుడు అతని బ్యాంకే. ఉదాహరణకు మా స్కీములను చూడండి. మీ ఆర్థిక వ్యవహారాలను మాకు అప్పగించినపుడు మీ ఉత్తమ ప్రయోజనాలకు సలహా యిస్తాం. మీరు ఎలాంటి అవాంతరాలకు గురికాకుండా నడుపుతాం. అనేక పొదుపుపథకాలు ప్రత్యేక బ్యాంకింగ్ సర్వీసులతో ఆశాపథమయిన భవిష్యత్తులోకానికి సుఖప్రదంగా ప్రయాణం చేయుటానికి మేము అవకాశం కల్పించుతాం.

ఇండియన్ బ్యాంకు
పూర్తిగా భారత ప్రభుత్వ యాజమాన్యంక్రింద నడిచే సంస్థ)
హెడ్ ఆఫీసు: 17 నార్త్ బీచ్ రోడ్ మద్రాసు 600 001.
భారతదేశమంతటా గల 519 బ్రాంచీలద్వారా
మీ ప్రయోజనాలను సంరక్షించే బ్యాంకు.

అణుశక్తి వినియోగంలో భారత్ ఈజిప్టుల సహకారం

చావన్ పర్యటన అనంతరం సంయుక్త ప్రకటన వెల్లడి

కైరో, మే 29

శాంతియుత ప్రయోజనాలకు ఆర్థికాభివృద్ధికి అణుశక్తిని వినియోగించేందుకు సహకరించాలని భారత్, ఈజిప్ట్ అంగీకరించాయి.

భారత విదేశాంగమంత్రి శ్రీ చావన్ నాలుగురోజుల పర్యటన అనంతరం నేడు సంయుక్త ప్రకటన వెలువడింది. "శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించేందుకు కొన్ని దేశాలకే పరిమితం కారాదు" అని ప్రకటన తెలిపింది.

భారత ఉపఖండంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు భారత్ చొరవను చావన్ వివరించారు.

భారత్ చర్యలు వాటి ఫలితాలపట్ల ఈజిప్టు ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన జనరల్ మహమ్మద్ గమాసీ [illegible] తనతో హర్షం వెలిబుచ్చారు. ఈ చర్యలు ఆ ప్రాంతంలో స్నేహ సహకారాలకు దారితీసి ప్రపంచ శాంతికి దోహదం చేయగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.

పశ్చిమాసియాలో ప్రస్తుత ప్రమాద పరిస్థితికి ఇజ్రాయిల్ మొండివైఖరే ప్రధాన కారణమని ఇరుపక్షాలూ స్పష్టం చేశాయి. దురాక్రమణ యుద్ధంద్వారా ఆక్రమించిన అరబ్ భూభాగాలనుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవాలి. తమ సొంత రాజ్యం ఏర్పరచుకునే హక్కుతో సహా పాలస్తీనా ప్రజల హక్కులను పునరుద్ధరించకుండా న్యాయమైన శాశ్వత పరిష్కారం సాధ్యంకాదు. ఐరాస తీర్మానాలను ఆమోదించేందుకు ఇజ్రాయిల్‌పై ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలి అని సంయుక్త ప్రకటన పిలుపునిచ్చింది.

చావన్ పత్రికాగోష్ఠి

అణు సహకారం ఆయుధ కర్మాగారం ఏర్పాటు భారత ఈజిప్టుల మధ్య త్వరలో చర్చలు ప్రారంభంకానున్నాయని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ వై.బి. చావన్ నేడిక్కడ తెలియజేశారు.

వివరాలు తెలియజేయుటానికి తిరస్కరించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ ఈజిప్టు కోరిన ప్రకారం పశ్చిమాసియా సమస్యపై జెనీవాలో జరుగనున్న మహాసభలో పాల్గొనేందుకు భారతదేశం సుముఖంగా లేదని చెప్పారు.

ఆయుధ కర్మాగారం ఏర్పాటుపై భారతదేశంతో సంప్రదింపులు జరిపేటానికి ఈజిప్టు ప్రతినిధివర్గం త్వరలో భారతదేశాన్ని సందర్శించనున్నదని తెలియజేశారు.

ఆయుధసంస్థ ఏర్పాటుకుగాను ఈజిప్టు ఇటీవలే మూడు అరబ్ దేశాలతో ఒప్పందం కుదుర్చుకున్నది అయితే ఈ కూటమి భారతదేశ ఈజిప్టులు నెలకొల్పనున్న ప్రాజెక్టుకు సహాయం చేసేదీ తెలియరాలేదు.

ఈజిప్టులో చావన్ మూడు రోజుల పర్యటన నేటితో ముగిసింది. ఆయన రేపు సిరియాకు బయలుదేరి వెళ్ళనున్నారు.

భారత నేవి

1975-76కు కాంట్రాక్టులు

1975 అక్టోబరు 1 నుండి 1976 మార్చి 31 వరకు ఈ క్రింది కాంట్రాక్టులకు సీలు వేసిన టెండర్లు ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్-చీఫ్ ఈస్టర్న్ నావెల్ కమాండ్, విశాఖపట్నంవారికి 26-6-1975 సాయంత్రం 5-30 వరకు కోరబడుచున్నవి.

కాంట్రాక్టు పేరు	[illegible]
డ్రెస్‌చేసిన కోళ్ళ సప్లయి	2,00,000/-
తాజా చేపల సప్లయి	60,000/-
తాజా కూరగాయల సప్లయి	4,50,000/-
తాజా పళ్ళ సప్లయి	1,25,000/-
తాజా బంగాళాదుంపలు ఉల్లిపాయల సప్లయి	25,000/-
తాజా ఆవుపాల సప్లయి	60,000/-
ముక్కలు చేసిన తెల్లరొట్టె సప్లయి	[illegible]00,000/-

నేవీ కాంట్రాక్టు [illegible] లేని కాంట్రాక్టరు వారు దేనిలో అర్హులో తెలుపుతూ 10-6-1975 లోపల దరఖాస్తు చేయాలి.

davp-681 (13)/75

రేడియో

ఆదివారం జూన్ 1
శ. 1897 జ్యేష్ఠ 11

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. 740 కి హె

6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని 7.15 అమరవాణి 8.20 బి. ఆర్. సి. అయ్యంగారి గాత్రం: 9.30 మీరు కోరిన పాటలు: 1.10 చిత్రసీమ: 1.30 రంగవల్లి [illegible] యుగం, [illegible] స్థానం: 2.10 బాలానందం: 3.00 సామాజిక [illegible] వక్షి ప్రత్యక్ష ప్రసారం: 5.30 నండూరి షో [illegible] 7.15 ఈనాటి పుస్తకం: 8.15 సితార సంగీతం: 8.30 జానపదగేయాలు: 8.45 లలిత సంగీతం 9.30 హరికథ. హరికథ ఎమ్ వెంకటేశ్వర్లు: 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

457.1 మీ. 840 హె:

6.00 వందే మాతరం శుభోదయం ప్రసార విశేషాలు; 6.05 భక్తిరంజని దేశభక్తి గేయాలు అధ్యాత్మ రామాయణ కీర్తనలు, సన్నాయిగీతాలు; 7.0 వెతుకులాట; 7.45 హిందీ గానం; 8.20 బొమ్మరిల్లు; 9.10 టి టి సీ. గానం: 11.45 చిత్రతరంగిణి . పుట్టింటి గౌరవం చిన్ననాటి కథలు, శ్రీ రామాంజనేయ యుద్ధం; 12.00 ధర్మ సందేహాలు; 1.20 చిత్రరంజని . మంచి మనసులు, యశోదకృష్ణ భాగస్తులు 5.30 హైదరాబాదీ పలె, 6.30 యువవాణి; 7.45 పురాణ కాలక్షేపం; 8.00 ఈమాసపు పాట - 'ఎడపవాళ్ళ పాట' 8.05 చిత్ర తరంగిణి 8.50 సమాచార పూర్ణం; 8.30 జానపదగేయాలు; 9.30 హరికథ, హై.రిలే 10.30 ప్రసార సమాప్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్.

టెండరు నోటీసు నెం. 3/75-76

ఈ క్రింద వివరించిన పనులకు సీలువేసిన టెండరు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి ఇరిగేషన్ సర్కిల్ నెం 3, నిజామాబాద్‌వారిచేత పేరుగల ఫారములందు మరియు ఆయా పనికి ఎదురుగా [illegible] (జి.ఓ.ఎం.ఎస్. నెం 1077 తేదీ 10-7-967 ప్రకారం రిజిష్టరైనటి రిజిష్టరు కాంట్రాక్టరు నుండియు తే: 24-6-1975 సా 3 గంటలవరకు సీలువేసిన టెండరు అందుకొనబడి అదే దినమున సా. 3.30 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అధికారముగల యేజెంట్ల ఎదుట తెరువబడును

[illegible] (1)	పని వివరము (2)	[illegible] (3)	[illegible] (4)	[illegible] (5)	[illegible] (6)	[illegible] (7)	[illegible] (8)	[illegible] (9)	[illegible] (10)
1	ఆదిలాబాదు జిల్లా నిర్మల్ తాలూకాయందలి [illegible] యొక్క నెం 4 [illegible] బ్యారేజి ప్రత్యేక [illegible] మరియు నిర్మాణము మరియు సి.డి.&సి.యం. పనుల నిర్మాణము	[illegible]	రు. 1,200/	ఇ.ఇ.డి. డి.[illegible] నిర్మల్ కడెం హెడ్‌క్వార్టర్సు	[illegible]	రు. 20 00	16 6 1975	19-6-75 మరియు 20-6-75	III వ తరగతి అపైన

1. టెండరు ఫారము యీ ఆఫీసువారు సప్లయిచేయు నిర్ణయించిన ఫారములందు పుంపవలెను టెండరు షెడ్యూల్లు పొందగోరువారు వారివారి సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. ఇరిగేషన్ సర్కిల్ నెం: 3 నిజామాబాద్‌వారికి [illegible] దరఖాస్తుద్వారా మరియు టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద చెల్లించిన అవసరమైన చలానాద్వారా పొందవలెను. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు కావున టెండరు పెట్టదలచినవారు [illegible] తెలుపబడిన తేదీలలో, ఆఫీసు వేళలలో, పనిదినములలో క్రింది సంతకందారుని ఆఫీసునుండి స్వయముగా పొందుటకు తగిన యేర్పాటు చేసుకొనవలెను.

2. పైన తెలుపబడినటు టెండరు దాఖలునకు నిర్ణయించబడిన గడువు తేదీ తరువాత దాఖలైన దరఖాస్తులు గమనించబడవు.

3. టెండరు షెడ్యూళ్ళు పొందగోరువారు తమ దరఖాస్తుతోకూడా తమ రిజిస్ట్రేషన్ సాక్ష్యాధారములను జతపరచవలెను. టెండరు సంఖ్యలు తోగాని లేక టెండరు షెడ్యూళ్ళు [illegible] పైన తెలిపిన రిజిస్ట్రేషన్ సాక్ష్యాధారములు [illegible] టెండరు షెడ్యూళ్ళు జారీచేయబడవు. పైన తెలిపిన గడువు తర్వాత టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడవు. మరియు అసంపూర్తిగా దాఖలైన టెండరు లేక గడువుదాటిన తరువాత పోస్టుద్వారా వచ్చిన టెండరు గమనించబడవు

4. టెండరు షెడ్యూళ్ళ ఖరీదును టెండరులో ఎనిమిది యేడుగాగల [illegible] ఇంజనీరువారికి "882 Cash remittances & adjustment between officers & rendering Accounts to the same Accountant General Accounts Officer (b)P.W. Remittances into treasury III OR in favour of the Executive Engineer mention above– వారి అకౌంట్ హెడ్ [illegible] టెండరు షెడ్యూళ్ళ [illegible] మరియు డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబడవు. ఒకదఫా చెల్లించబడిన టెండరు షెడ్యూళ్ళఖరీదు మరల తిరిగి జమ యివ్వబడదు

5. ఇతర రాష్ట్రములందుంటూ టెండర్లు పెట్టదలచి టెండరర్లు ధరావత్తుసొమ్మును పైన తెలిపియున్న [illegible] ఇంజనీరువారి పేరునకు ఇండియాలో ఏదే షెడ్యూల్డు బ్యాంకునుండైనా పొందిన [illegible] డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను

6. పైన తెలుపబడిన ధరావతుసొమ్ము చలానా రూపమున సంబంధిత [illegible] సబ్ ట్రెజరీలకు చెల్లించబడునట్లు "K. Deposits and Advances (b) Deposits not bearing interest 843 Civil Deposits. అను అకౌంటు హెడ్ [illegible] ధరావత్తు క్రింద [illegible] పనికి టెండరు [illegible] చలానా [illegible] ఫుటుగా పంపవలెను. అట్లు చేయనిచో టెండరు నిరాకరించబడును. ఎగ్రిమెంటులో [illegible] 1 శాతం ఇ. యం. డి. చెల్లించాలి.

7. ఏ కారణముగాని, యేవిధముగా తెలియచేయకనే యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించుటకధికారమును సూపరింటెండింగు ఇంజనీరు (పి. డబ్ల్యు. డి., ఇరిగేషన్ సర్కిల్ నెం: 3, నిజామాబాద్‌వారు రిజర్వు చేసుకొనియున్నారు.

డి. రాజేంద్రకుమార్,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు.డి.,
ఇరిగేషన్ సర్కిల్ -3, నిజామాబాద్.

DIPR/638/75



జవహర్‌లాల్ నెహ్రూ సంస్మరణ
భారతీయ ప్రణాళికల పిత

ఏదో మాయాజాలమైన సోషలిస్టు లేదా పెట్టుబడిదారీ పద్ధతి అనుసరించడం వల్ల దారిద్ర్యం అదృశ్యమై హఠాత్తుగా సిరి సంపదలు చేకూరవు. దీనికి ఒకే ఒక మార్గం కష్టపడి పని చేయడం, దేశ ఉత్పత్తి స్తోమతని పెంచి, దాని లాభాలు సమానంగా పంపిణీ అయ్యేట్టు చూడడం.

- జవహర్‌లాల్ నెహ్రూ

davp [illegible]

సృజన సమర్పించు

అనురాగాలు

దర్శకత్వం: K.S.రామిరెడ్డి B.Sc., D.E., నిర్మాత M.గోపాలకృష్ణారెడ్డి

పూర్ణా రిలీజ్

NAVRANG



"ఇద్దరు లేక ముగ్గురు" చాలంటుంది పరిమిత కుటుంబం
రెండు కాదు మూడు సార్లు చూడాలంటుంది మూడవవారం
చూసిన కొద్దీ చూడాలనిపించేది "జీవనజ్యోతి"

డి.వి.యస్. ప్రొడక్షన్స్

జీవనజ్యోతి

ఈస్ట్‌మన్ కలర్

డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్ర:
విజయా పిక్చర్స్
సీడెడ్:
జయలక్ష్మి పిక్చర్స్
నైజాం:
జనతా పిక్చర్స్
మైసూరు:
గోకుల్ కంబైన్స్
నార్త్ ఈస్ట్ ఇండియా:
శ్రీ ఎస్.ఆర్. కంబైన్స్

దర్శకత్వం: కె. విశ్వనాథ్ B.Sc.
నిర్మాత: డి.వి.యస్. రాజు
సంగీతం: కె.వి. మహదేవన్

శంకరునికి గర్వభంగం చేయటానికి, ఆదిశక్తి
అహంకారం తొలగించటానికి, మహావిష్ణువు
కల్పించిన మాయాజాలం-
శివకేశవులలో ఘనులెవరు?
స్త్రీ పురుషులలో అధికులెవరు?
చూడండి!

P.S.R. పిక్చర్స్ వారి

మాయా మశ్చీంద్ర

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం-స్పెషల్ ఎఫెక్ట్స్: బాబూభాయి మిస్త్రీ
నిర్మాత: పింజల సుబ్బారావు

30-5-75 నుండి ఒంగోలు-శ్రీదేవి (ఏ.సి.)లో విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది

ఆస్తులు పెరిగినాక
అంతస్తులు పెంచుకొని
చిన్ననాటి చెలిమికి
శ్రీకారం చుట్టే
యీ సంఘంలో
చెలిమికి
బలిమి నిచ్చిన
చిత్రం!

ఏ.వి.యం.సీజర్ సమర్పించు
మారుతీ ప్రొడక్షన్స్

బాబు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం కె.రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాత ఏ.యస్.కుమార్ బి.ఎ.

LAKSHMI PUBS

లక్ష్మీ ఫిలింస్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటరు, పబ్లిషరు : టి. వెంకటేశ్వరరావు; ఎడిటర్ : సి.రాఘవాచారి; ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2